


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24 అక్టోబర్ 2025 14 పేజీలు






## కరీంనగర్ డీసీసీ అధ్యక్ష పదవి కోసం
# ఆసక్తికర పోటీ

- కరీంనగర్ కాంగ్రెస్‌లో తారాస్థాయికి చేరిన ఉత్కంఠ
- అధిష్ఠానం నిర్ణయం కోసం కాంగ్రెస్ వర్గాల ఎదురుచూపు
- డీసీసీ అధ్యక్ష పదవికి "ముగ్గురు బలమైన ఆశావహులు"
- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి - ఆల్‌ఫోర్స్ నరేందర్ రెడ్డి - వెలిచాల రాజేందర్ రావు మధ్య తీవ్ర పోటీ



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం ఈసారి పోటీ గట్టిగానే సాగుతోంది. ముఖ్యంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఎవరికీ వారే పదవిపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.పార్టీ అధిష్టానం "పార్టీకి సేవ చేసిన వారికి పదవి ప్రాధాన్యం,పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ అనే సూత్రం ప్రకటించడంతో, కరీంనగర్ కాంగ్రెస్ వర్గాల్లో కొత్త చైతన్యం కనిపిస్తోంది. కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ వర్గాలు మరోసారి చురుకుదనం ప్రదర్శిస్తున్నాయి. ఎవరికీ వారే తమ బలం చూపించేందుకు ముమ్మరంగా పావులు కదులుతున్నారు.సీనియర్ లీడర్ల నుంచి యువ నాయకుల వరకు దాదాపు ప్రతి వర్గం నుంచీ ఆశావహులు ముందుకొచ్చారు.పదవి కోసం ప్రయత్నాలు, సిఫారసులు, లాబీయింగ్‌లు వేగం పుంజుకోవడంతో కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయ వాతావరణం ఉత్కంఠతో కిటకిటలాడుతోంది.జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తును నిర్దేశించే కీలక నిర్ణయంగా ఇది మారుతుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. 2లో

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం
- కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు (మిగతా 2లో)



### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్‌గా
# గరీమ అగర్వాల్

- అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ
- ఇన్చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు

సెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం. హరిత

**సూర్య రాజన్న సిరిసిల్ల** 2లో



# యూటర్న్ చేస్తుండగా రోడ్డు ప్రమాదం

- చిన్నారి సహా మరో వ్యక్తి దుర్మరణం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారి సహా మరో వ్యక్తి దుర్మరణం (మిగతా 2లో)





# కరీంనగర్ డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఆసక్తికర పోటీ

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి జిల్లాలో కాంగ్రెస్ వర్గాలు ఉత్కంఠతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. పార్టీ పునరుద్ధరణకు కీలకమైన ఈ పదవికి ముగ్గురు బలమైన నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు మధ్య సైలెంట్ కానీ తీవ్ర పోటీ నడుస్తోంది. ఈ ముగ్గురూ తామే సరైన ఎంపిక అని తమ వర్గాలను చురుగ్గా చలనం చేస్తుండగా, అధిష్ఠానం ఎవరిపై విశ్వాసం ఉంచుతుందో అన్న ఆసక్తి పెరిగింది. పార్టీ సీనియారిటీ, చురుకుదనం, ప్రజా గుర్తింపు అన్న మూడు భిన్న ప్రమాణాలు ఈ పోటీలో తూకం వేస్తున్నాయి. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఎవరు కైవసం చేసుకుంటారన్నది ఇప్పుడు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లోనూ చర్చనీయాంశమైంది.

**- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి క్రమశిక్షణా పరుడు, సీనియర్ నాయకుడు**



35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిరంతర సేవలందిస్తున్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పార్టీకి విధేయుడిగా పేరుగాంచారు. గత 10 సంవత్సరాల పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసి, కార్యకర్తల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. పార్టీ క్యాడర్‌తో ప్రత్యక్ష అనుబంధం ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు మంత్రులతో సన్నిహిత సంబంధాలు కలిగిన కోమటిరెడ్డి, వారందరి మద్దతును కూడా పొందుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. “పార్టీ పట్ల క్రమశిక్షణతో ఉన్న నాయకుడే డీసీసీకి తగినవాడు” అనే అభిప్రాయం కొంతమంది సీనియర్ నాయకుల మధ్య వినిపిస్తోంది.

**- ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యావేత్త, యువ నాయకుడు**



ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, విద్యా రంగంలో ప్రముఖ స్థానం సంపాదించు కున్నారు. ఆల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అధినేతగా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉన్నారు.యువత, మేధావి వర్గాలతో ఉన్న అనుబంధం వల్ల పార్టీకి ఆధునిక దృక్పథం తీసుకురాగల వ్యక్తిగా కొందరు అభిప్రాయపడుతున్నారు. “పార్టీ పదవి ఇస్తే, తగిన కృషితో ఫలితాలు చూపగలవాడు” అని ఆయన అనుచరులు చెబుతున్నారు.

**- వెలిచాల రాజేందర్ రావు పార్లమెంట్ అభ్యర్థి, పట్టుదల గల నాయకుడు**



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన వెలిచాల రాజేందర్ రావు కూడా ఈ రేసులో బలమైన అభ్యర్థిగా కనబడుతున్నారు. ఆయన కుటుంబం రాజకీయంగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కలిగి ఉండడం, ఇటీవల కాలంలో పార్టీ కొరకు కృషి చేసి తన ముద్ర వేసుకున్నారు. పార్టీ పునరుద్ధరణలో చురుకైన పాత్ర పోషించగల నాయకుడిగా ఆయనను స్థానిక నాయకులు, కార్యకర్తలు చూస్తున్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవుల కోసం ఆశావహుల దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వీకరించారు. ఇందులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 32 మంది, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 22 మంది దరఖాస్తులు సమర్పించారు.ప్రముఖ ఆశావహుల జాబితాలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,వెలిచాల రాజేందర్ రావు, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, పత్తి కృష్ణారెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, కాశి పాక రాజేష్, సత్తు మల్లేశం, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆకారపు భాస్కర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నెల్లి నరేష్ మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్, దాసరి భూమయ్య, తిప్పారపు సంపత్, మహమ్మద్ ఖాలీముద్దీన్, మ్యాకల రవీందర్, సయ్యద్ జమాలుద్దీన్, మూల జైపాల్ మహమ్మద్ అబ్దుల్ సలాం, ఎస్.కె సిరాజ్ హుస్సే న్, శ్రీపురం నాగప్రసాద్, పడాల రాహుల్, దీకొండ శేఖర్, రుద్ర సంతోష్, ప్యాట రమేష్, గూడెపు సారంగపాణి, చర్ల పద్మ నాయకులు బరిలో ఉన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ దరఖాస్తు చేసిన వారిలో బానోతు శ్రావణి నాయక్ ముల్కల ప్రవీణ్ షబానా మహమ్మద్, కొరివి అరుణ్ కుమార్, మహమ్మద్ తాజుద్దీన్, మాచర్ల ప్రసాద్ సయ్యద్ ముజీబ్ హుస్సేన్ కంకణాల అనిల్ కుమార్ సర్దార్ ధన సింగ్ మహమ్మద్ అబ్దుల్ సలాం అస్తపురం రమేష్ ఎస్.కె సిరాజ్ హుస్సేన్ మహమ్మద్ జమాలుద్దీన్ అబ్దుల్ రెహమాన్ బోనాల శ్రీనివాస్ కొట్టె ప్రభాకర్ దీకొండ శేఖర్ గడ్డం శ్రీనివాస్ వీర దేవేందర్ పటేల్ వైద్యులు అంజన్ కుమార్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ ఉన్నారు. ఇప్పటివరకు జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు మొత్తం 54 మంది దరఖాస్తులు రావడం పార్టీ చైతన్యానికి నిదర్శనం. కానీ వాస్తవ పోటీ మాత్రం ఈ ముగ్గురు నాయకుల మధ్యే ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.కేవలం ఒక పదవి కోసం పోటీ కాదు, కరీంనగర్ కాంగ్రెస్ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకత్వ యుద్ధం.”అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో చూడాల్సి ఉంది.కోమటిరెడ్డి సీనియారిటీనా? ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి యువశక్తినా? లేక వెలిచాల రాజేందర్ రావు అనుభవమా?ఏది అయినా, ఈ నిర్ణయం కరీంనగర్ కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త దిశను నిర్దేశించబోతోంది.

## యూటర్న్ చేస్తుండగా రోడ్డు ప్రమాదం

(మొదటి పేజి తరువాయి)

చెందారు. బైపాస్ రోడ్డులో స్కూటీపై యూటర్న్ తీసుకుంటుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది.ప్రమాదంలో చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల అంజయ్య, నీరజ దంపతుల పెద్ద కుమార్తె పిట్టల సాన్విత (9) తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజేరియా (37) అక్కడికక్కడే మృతి చెందారు.పిట్టల నీరజ తన ఇద్దరు కుమార్తెలతో కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి నుండి తన అత్తవారింటికి వెళ్తున్న క్రమంలో సిరిసిల్లలో తెలిసిన వ్యక్తి ఆయన అజేరియా స్కూటీపై పెద్ద కుమార్తె సాన్వితను కూర్చోబెట్టి తాను ఆటోలో ప్రయాణించింది. కాగా అజేరియా మొదటి బైపాస్ రోడ్డు వద్ద యూటర్న్ తీసుకుంటుండగా కారు వచ్చి ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్‌గా గరిమ అగర్వాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా నుండి బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన గరిమ అగర్వాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇన్చార్జి కలెక్టర్గా సైతం అదనపు బాధ్యతలను స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు.

**సూర్య. ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలానికి మొక్క జొన్న కొనుగోలు కేంద్రం మంజూరు అయిందని ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ ప్రత్యేక చొరవ తో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం మంజూరు చేయించడం జరిగిందని, మార్కెట్ కమిటీ ఆవరణలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.మొక్క జొన్న ను కేంద్రానికి తీసుకువచ్చి షెడ్ల కింద నిలువ చేసుకోగలరని ఏ ఎం సి చైర్ పర్సన్ తెలిపింది.మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే కు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

(మొదటి పేజి తరువాయి)



పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), ఆయుధాలు, అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్ ను పేల్చేందుకు వీలుగా వుండే వజ్ర వాహనంతో పాటు ప్రదర్శనలో ఉంచారు. షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.



# హాజీపూర్‌లో గంజాయి సాగు

## - ముగ్గురు ఉత్తరప్రదేశ్ వ్యక్తుల అరెస్ట్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల మండలంలోని హాజీపూర్ గ్రామంలో గంజాయి మొక్కల సాగు జరుగుతోందని నమ్మదగిన సమాచారం అందడంతో కోరుట్ల పోలీస్‌లు సాయంత్రం ఆరు గంటల సమయంలో దాడి నిర్వహించారు.ఎస్సై ఎం. చిరంజీవి నేతృత్వంలో పోలీసులు హాజీపూర్ ప్రాంతంలో తుమ్మ చెట్ల మధ్య ఉన్న ఒక ఖాళీ స్థలంలో దాచిపెట్టి పెంచిన 9 గంజాయి మొక్కలను గుర్తించారు. ఆ మొక్కలను ఒక పెద్ద డ్రమ్ములో సాగు చేస్తూ ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు అయినవారిలో భోలా శంకర్ దామన్ గంజ్ గ్రామం, మిర్జాపూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. కైలాష్ కుమార్ మిర్జాపూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్,సాని మిర్జాపూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కు చెందిన వారు ఉన్నారు.వారి వద్ద నుండి పోలీసులు రూ. 90,000/- విలువ గల 9 గంజాయి మొక్కలను, అలాగే రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు %ఎ=ూ%లు మరియు వ్యవసాయాధికారి నాగమణి కూడా పాల్గొన్నారు. అరెస్టయిన ముగ్గురినీ ఈరోజు రిమాండుకు తరలించారు. గంజాయి పండించినా, అమ్మినా లేదా కొనుగోలు చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు హెచ్చరించారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 24 అక్టోబర్ 2025 3


# పత్తి కొనుగోళ్లలో పారదర్శకత!

**- 'కపాస్ కిసాన్ యాప్'లో స్లాట్ బుకింగ్ సౌకర్యం - రైతుల సమయం ఆదా.. తగ్గనున్న దళారుల ప్రాబల్యం**
**- పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద తగ్గనున్న గందరగోళం**

**సూర్య, కోనరావుపేట**

పత్తి రైతుల ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 'కపాస్ కిసాన్ యాప్' వ్యవస్థ కొత్త దశను ప్రారంభించింది. ఇప్పటి వరకు పత్తి అమ్మకానికి మిల్లుల వద్ద గంటల తరబడి క్యూల్లో నిలబడి ఎదురుచూడాల్సిన రైతులకు ఇది ఒకవరంగా మారింది. యాప్ ద్వారా ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించడం రైతు జీవితంలో సాంకేతిక పరివర్తనకునిదర్శనం. పత్తి అమ్మకానికి రైతు మిల్లులో వెళ్లే ముందు యాప్ ద్వారా తనకు సౌకర్యంగా ఉన్న మిల్లును, సమయాన్ని ఎంపిక చేసుకోవచ్చు.స్మార్ట్ మొబైల్ ఉన్న ప్రతి రైతు కేవలం కొన్ని నిమిషాల్లోనే స్లాట్ బుక్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ నుంచి ధృవీకరణ వరకు అన్ని దశలు ఆధార్ ఆధారిత సురక్షిత విధానంలోనే ఉంటాయి. స్లాట్ ధృవీకరణ వచ్చిన తర్వాత రైతు నిర్దిష్ట తేదీ, సమయానికి మిల్లుకు వెళ్లి పంట అమ్మకం పూర్తిచేయగలడు.గతంలో మిల్లుల వద్ద మధ్యవర్తులు, అనధికారిక దళారీల వల్ల పర్యవేక్షించేలా డేటా అందుబాటులోకి వస్తుంది. ఇది రైతు హక్కులకు రక్షణగా నిలుస్తుంది. స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతు సమయం ఆదాఅవుతుంది. మిల్లుల వద్ద అనవసర గందరగోళం





తగ్గుతుంది.ప్రభుత్వం, జీన్నింగ్ మిల్లులు, మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయం బలపడుతుంది. ప్రత్తి రైతు చేతిలో స్మార్ట్ మొబైల్ ఉంటే చాలు అమ్మకానికి రైతులు నష్టపోయేవారు. కానీ ఈ యాప్ ద్వారా మధ్యవర్తుల వ్యవస్థకు సమస్యే లేదు అన్న మాట నిజమవుతోంది. కపాస్ కిసాన్ యాప్ ఒక చెక్ పడింది. ఏ రైతు ఎప్పుడు, ఎక్కడ తన పత్తి అమ్మాలో ప్రభుత్వం మార్గదర్శకంగా నిలుస్తోంది పంట పండించిన రైతు చెమటకు తగిన ధర అందుకునే దిశగా ఇది చారిత్రాత్మకమైన అడుగు. రైతు బలపడితేనే గ్రామం బలపడుతుంది అదే ఈ యాప్ ఇచ్చే సందేశం.

**- పంట నమోదు సమయంలో ఆధార్, మొబైల్ తప్పనిసరి - వ్యవసాయ విస్తరణ అధికారి హేమాజీ**

పత్తి రైతులు ముందుగా తమ పత్తి పంటను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలి. పంట నమోదు సమయంలో ఆధార్ లింక్, మొబైల్ నంబర్ కూడా సరిచేసుకోవడం తప్పనిసరి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్లోడ్ చేసి, ఆ మొబైల్ నంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రైతులు తమ పత్తి పంటను దళారులకు తక్కువ ధరలకు అమ్మ వద్దని సిసిఐ నిర్ధారించిన మద్దతు ధరకుమాత్రమే పత్తిని అమ్మాలని రైతులకు సూచించారు.పంట నమోదు,రిజిస్ట్రేషన్ లేదా అమ్మకాలకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే,సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి

**- టీం వర్క్ చేయాలి - ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**
**- వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష**



**సూర్య, రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నమస్తే కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**




హనుమకొండ నమస్తే తెలంగాణ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించా రు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలనను అర్థం చేసుకోలేక మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని అన్నారు.ఇది ఇందిరమ్మ రాజ్యమేనా..ప్రజా పాలన అంటే దాడులేనా అని రవి గౌడ్ ప్రశ్నించారు.అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తున్న నమస్తే తెలంగాణ పత్రికపై దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మట్టి శ్రీనివాస్,ఎస్.కె.అప్రోచ్ శ్రీనివాసరావు, హరీష్, అరికెళ్ళి వినయ్ కుమార్, సంపత్,సాయి,నరేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడిచేసిన నిందితుల్ని శిక్షించాలి

**- కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు**

**సూర్య, వేములవాడ**

సిరిసిల్ల కోర్టు సీనియర్ న్యాయవాది వరద మారుతిపై జరిగిన దాడికి న్యాయవాదులు జూనియర్, సీనియర్ కోర్టు విధులు బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన నిందితుల తరపున న్యాయవాదులు కోర్టులో వకాలాత్ దాఖలు చేయొద్దని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, కమటం అంజయ్య, మాదాసు దేవయ్య, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్, నాగుల సంపత్ గౌడ్, గౌంటి శంకర్, రేగుల రాజకుమార్, జెట్టి శేఖర్, భీమ మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, వడ్లకొండ శ్రీకాంత్, యమ తిరుపతి, నేదురి అభిలాష్, గుడిపల్లి మహేష్, ఉల్లెందుల అనిల్, పొత్తూరి జనార్దన్ ,వెంకటేష్, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ,నాయిమా నాసారి, పడిగెల మమత, మొగిలీ సుజాత తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 10 తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది అని ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూకలమర్రిని సందర్శించి వ్యాస రచన నిర్వహణను పరిశీలించారు. ఇందులో మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా

**- ట్రాక్టర్ సీజ్, యజమాని, డ్రైవర్ అరెస్టు, రిమాండ్**
**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య, ఇల్లంతకుంట**



అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని, యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసి అరెస్టు, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపాడు.గురువారం మండలం లోని పొత్తూరు గ్రామ శివారు లోని బిక్క వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక నింపుకొని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ నక్క రజనీకాంత్, ట్రాక్టర్ యజమాని ఆకుల తిరుపతిలపై కేసు నమోదు చేసి ఆ ఇరువురిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపాడు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- వెలుముల స్వరూప రెడ్డి**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని చిన్నబోనలలో మెప్మా సెంటర్ ను సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి ప్రారంభించారు. సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామం చిన్నబోనలలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా మెప్మ సెంటర్ ను సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల పాలు చేసి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెప్మా సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి సరైన మద్దతు ధర పొందాలని కోరారు. ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్ల హరికృష్ణ,వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ లు,రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలతో వృద్ధురాలు ఆత్మహత్య

**సూర్య, బోయినపల్లి**



మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల నర్సమ్మ వయసు 65 సంవత్సరాలు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం ఉదయం 10:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లరు. గురువారం విలాసాగర్ చెరువులో మహిళా మృతదేహం తేలియాడుతూ స్థానికులకు కనిపించగా సమాచారం అందుకున్న పోలీసులు చెరువు దగ్గరికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశా రు. ఆమె ఆరోగ్య సమస్యల కారణంగా మానసిక ఆందోళనకు గురై ఆత్మ హత్యకు పాల్పడినట్లు అమె కొడుకు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమాకాంత్ తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల



## పట్టణ అభివృద్ధికి 50 కోట్ల నిధుల మంజూరు

### - జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్త - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ 38వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు,37వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అంతకముందు 38వ వార్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రిని కోరగానే జగిత్యాల కు 50 కోట్ల నిధులు మంజూరుకు హామీ ఇచ్చారన్నారు.మోతే మాల వాడ ప్రాంతం లో మహిళ సంఘం భవనానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని, జగిత్యాల పట్టణాన్ని సుందరంగా మార్చడం లో ప్రజలు ముఖ్యంగా మహిళల పాత్ర కీలకం అన్నారు.తడి పొడి చెత్త



సేకరణ లో మున్సిపల్ కార్మికులకు ప్రజలు సహకారం అందించాలని, జగిత్యాల పట్టణ అభివృద్ధికి తను నిరంతరం కృషి చేస్తానన్నారు. తెలంగాన రాష్ట్రంలో ఉచిత కరెంట్, మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అమలు జరుగుతున్నాయి అన్నారు. 200 కోట్లతో నూతన హాస్పిటల్ కు నిధుల మంజూరు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నాన న్నారు. పేదల ప్రజల పక్షాన అండగా ఉంటూ, అర్హులు అందరికీ ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూం ఇండ్ల ను మంజూరు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డి ఈ ఆనంద్, ఎ ఈ అనిల్, టిపిఎస్శ్రీకర్,మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంధ్య కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, నాయకులు నకుమల్ల లక్ష్మి నారాయణ, పోతునుక మహేష్, రాజు, వెన్నెల నరేందర్, భరత్,ఓం ప్రకాష్,దాసరి సుభాష్, అజీజ్,అనిల్, ఆడేపు సత్యం, చారి,మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్ లు, పట్టణ వార్డు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాల అద్దె రేట్లు పారదర్శకంగా ఉండాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వరి కోత యంత్రాల అద్దె రేట్లు పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో గురువారం వరి కోత యంత్రాల యజమానులు, డ్రైవర్లు, సంబంధిత సిబ్బంది, వ్యవసాయ అధికారులు ఏడిఏలతో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా రవాణా అధికారి ఎం. శ్రీనివాస్ పాల్గొని రైతులకు, హార్వెస్టర్ యజమానులకు ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి కోత సమయంలో నాణ్య మైన ధాన్యం సేకరణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, హార్వెస్టర్ యంత్రాలను సక్రమంగా నిర్వహించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.



హార్వెస్టర్ యజమానులు రైతుల వద్దకు సమయానికి చేరి సహకరించాలన్నారు. డీఏఓ భాస్కర్ మాట్లాడుతూ హార్వెస్టర్ యజమా నులు పంట పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోత ప్రారంభించాలని, మెషిన్‌లోని బ్లోయర్ సక్రమంగా ఆన్‌లో ఉంచాలని, ఆర్ పీఎం 19-20 కంటే తక్కువగా ఉండకూడదని సూచించారు. ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కోత అనంతరం శుభ్రపరచిన ధాన్యాన్ని వేరు చేసి నిల్వ చేయాలని, ధాన్యంలోని తేమ శాతం 17% లోపే ఉంచితే మద్దతు ధర లభిస్తుందని వివరించారు. డీటీఓ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ హార్వెస్టర్ యంత్రాల రవాణా సమయంలో రోడ్డు రవాణా నిబంధనలు తప్పక పాటించాలని, డ్రైవర్‌లు లైసెన్స్ వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.అధికారులు రైతులు యజమానులు పరస్పర సహకారంతో కోత సజావుగా నిర్వహించి జిల్లా యంత్రాంగనికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల హక్కుల రక్షణకు కృషి

### - సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సీనియర్ సిటిజెన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో టాస్కా జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయిన మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్‌కి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయిన రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డిలకు పౌర సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యల పరిష్కారం, సంక్షేమము కోసం ప్రత్యేకంగా సీనియర్ సిటిజెన్స్ కమిషన్ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఆ కమిషన్ చైర్మన్‌గా తమ రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహా రావును నియమించాలన్నారు. వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ఉద్యోగుల వేతనాల లో నుంచి ప్రతి నెల 10శాతం మినహాయించి ఆ తల్లిదండ్రులకు అందజేసేలా చట్టం తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం. డీ. యా కూబ్, కోశాధికారి వెల్ ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి. అశోక్ రావు, కే. సత్య నారాయణ, పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, బీసీ మహిళా జేఏసి అధ్యక్షురాళ్లు కస్తూరీ శ్రీమంజరి, గంగము జలజ, సీనియర్ సిటిజన్స్ మహిళా కార్యదర్శి బి. కరుణ, మండల అధ్యక్షురాలు రాధ, మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కుల ఆంజనేయులు,మైనారిటీ నేతలు జాఫర్, యాకూబ్ హుస్సేన్, సయ్యద్ యూసుఫ్, వజీర్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏ సీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిశీలన

**సూర్య పెగడపల్లి**



ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఇంటి నిర్మాణపనులను త్వరితగతిన చేపట్టుకోవాలని పెగడపల్లి ఎంపీడీవో శశికుమార్ రెడ్డి పేర్కొన్నారు. పెగడపల్లి మండలంలోని నామాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు నిర్మాణ పనులకు సంబంధించి విడుతలవారీగా బిల్లుల మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు చేపట్టుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మ్యాకవెంకయ్యపల్లి లో అంగన్వాడీ కేంద్రం వన నర్సరీని ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**సూర్య మేడిపల్లి**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం రోజు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ మాడ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి పోలీస్ స్టేషన్ వర్టికల్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిజిటెట్‌లో భాషల సిలబస్ మార్పుకై ముఖ్యమంత్రి కి వినతి

**సూర్య,రాయికల్**



తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న టిజిటెట్ నందు పేపర్-2లో సిలబస్ మార్పు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిజిస్టర్ పోస్టు,మేయిల్ ద్వారా వినతి పత్రం అందజేసి నట్లు భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.పత్రిక ప్రకటనలో ఆయన వివరాలు తెలుపుతూ తెలుగు,హిందీ,ఆంగ్లం, ఉర్దూ,సంస్కృతం, కన్నడ, మరాఠీ మొదలగు సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ సిలబస్ (60 మార్కులు) లో లేకపోవడం వలన భాషోపాధ్యాయులకు అర్హత సాధించడం చాలా కష్టంగా మారిందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాషోపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టిజి టెట్ పేపర్-2లో కంటెంట్ 60 మార్కులతో నిర్వహిస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణలో కూడా భాషోపాధ్యాయుల టెట్ పేపర్ 2లో సిలబస్ ను సంబంధిత సబ్జెక్టులలో కంటెంట్ 60 మార్కులు ఉండేలాగా మార్పు చేసి న్యాయం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన ముఖ్యమంత్రిని,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిలను సవినయంగా కోరుతూ రిజిస్టర్ పోస్టు, మేయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించినట్లు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## సియం సహాయ నిధి చెక్కు అందజేసిన జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నూతిపల్లి ముత్తమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు అయిన చెక్కును అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ప్రతి ముఖ్యమంత్రి సహాయ నిధి అప్లికేషన్ ను ప్రత్యేక చొరవ తీసుకుని చెక్కు లను ప్రజలకు త్వరితగతిన ఇప్పిస్తున్న, కోరుట్ల నియోజకవర్గ రథసారధి మనసున్న మారాజు నర్సింగరావుకు ధన్యవాదాలు తెలిపారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శుక్రవారం 24 అక్టోబర్ 2025 5


# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర - రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్క జొన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్ర యించి కనీసం మద్దతు ధర పొందాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నా రు.కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువా రం వ్యవసాయ మార్కెట్‌లో డి.సి.ఎం.ఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ స్థానిక నాయకుల తో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయర మణా రావు మాట్లాడుతూ రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్క జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుందన్నారు. మొక్క జొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట సాగు చేసిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ధర అందించి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడు తుందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షే మ పథకాలతో ముందుకు పోతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతు దన్నారు. గత యేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుందన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుం దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత పాలకులు పెద్దల దగ్గర క్వింటాలు వడ్లకు 10 కిలోల పైన తరుగు తీసి రైతులను నట్టేట ముంచారన్నారు. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు.తదుపరి వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో వరి పంటకు మద్దతు ధర పట్టిక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, డీఎంవో శ్రీకాంత్, ప్రవీణ్ ,మార్కెట్ చైర్పర్సన్ ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ పొన్నమనేని దేవేందర్ రావు, బంగారు రమేష్, మాదాసి సతీష్, శివరామకృష్ణ ,ఎనగంటి రవి, తాండ్ర సురేష్ ,మోహన్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా మంత్రి దుద్దిల్ల

**సూర్య, ముత్తారం**



బాధితుడికి అండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ముత్తారం మండల కేంద్రానికి చెందిన మండల లక్ష్మణ్ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స కొరకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు అవు తుండడంతో మంథని ఎమ్మెల్యే, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలపడంతో వెంటనే స్పందించిన ముఖ్య మంత్రి సహాయనిధి నుండి ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించారు. ఎల్ ఓ సి పత్రాన్ని గురువారం హైదరాబాదు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమ యంలో అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బావిలో దూకి యువకుడు ఆత్మహత్య

**సూర్య - సుల్తానాబాద్**



పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ చెందిన యువకుడు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం న్యాతరి రాజు (37) కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గత కొంతకాలంగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆ ప్రైవేట్ ఆసుపత్రి మూసివేయడంతో రాజుకు పని లేకుండా పోయింది. కరీంనగర్ లోని కిరాయి ఇంటిని ఖాళీ చేసి సుల్తానాబాద్‌లోని తన సొంత ఇంటిలో కుటుం బంతో ఉంటున్నాడు. కొద్ది రోజులుగా మానసికంగా ఇబ్బంది పడుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం తన సెల్ ఫోన్ ఇంటి దగ్గర పెట్టి భార్యా పిల్లలకు చెప్పకుండా మోటార్ సైకిల్ పై ఇంటి నుంచి వెళ్ళిపోయి, ఎస్సారెస్పీ కెనాల్ ప్రక్కన గల బావిలో దూకి ఆత్మహత్య చేసు కున్నాడని స్థానికులు తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మం డలంలోని ఎలిగేడు, లాల పల్లి, సుల్తాన్ పూర్ గ్రామాలలో ఇటీవల పలువురు మృతి చెందగా గురువారం ఆ కుటుంబాల సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అనంతరం నర్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న,కుమార్ యాదవ్ ఇటీవల బైక్ ఆక్సిడెంట్‌లో గాయాలవడంతో వారిని కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి- మోహన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి,న్యాథరి పోచాలు, బద్దం తిరుపతి రెడ్డి,బాసంపెల్లి రాజేశం,రాజేశ్వర్ రెడ్డి, సమ్మయ్య,బాసంపెల్లి వినోద్ ,బోయిని సత్యం,గోపు రాజిరెడ్డి,అమ్ముల శ్రీనివాస్, శాంతి రెడ్డి, కవ్వంపెల్లి బాపయ్య,కవ్వంపెల్లి నారాయణ, పొన్నాల అనిల్ రవీందర్ రెడ్డి తీపిరెడ్డి రాంరెడ్డి,మీసరగొండ మల్లేశం గుడుగులరాజేశం, మల్లయ్య, బాసం పెల్లి శ్రీనివాస్,కిషన్ రెడ్డి, జెగన్ మహేష్ మల్లేశం, వినోద్ గోస్కీ తిరుపతి, పంగ రవి,ఆంజనేయ రావు,క్రాంతి,గట్టయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య - సుల్తానాబాద్**



23 రాష్ట్ర, జాతీయ స్థాయిలో టగ్ ఆఫ్ వార్, టేబుల్ టెన్నిస్, చదరంగం పోటీ లలో రాణిస్తున్న విద్యార్థులను అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించే దుకు నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం రాటు తేలుతున్నా రని అన్నారు. ఇటీవల మహారాష్ట్రలోని షిరిడి నగరంలో జరిగిన జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో వినీష్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచా రని అలాగే ఇటీవల కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా చదరంగం పోటీ ల్లో పాల్గొని అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు వాసుదేవ్ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. టేబుల్ టెన్నిస్ అండర్ 17 విభాగం లో గోపతి త్రిలోచన్ వర్మ, శ్రీరామదుర్గ, కే కార్తికేయ అండర్ 14 విభాగం లో జి. అమోఘవర్మ, బీం సమన్యు, జి. సన్నిహిత్ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్.జీ.ఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ముగ్గురు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ సెలక్షన్స్ అండర్-14, అం డర్-17 బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. సెంటినరీ కాలనీ లోని జె. ఎన్.టీ.యూ కాలేజ్ క్రీడా మైదానం నందు పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ట్రినిటీ విద్యార్థులు శ్రీ నిత్య,మిథాలీలు,శ్రీ చైతన్య స్కూల్‌కి చెందిన జంగిలి మనస్వి పెద్దపల్లి జిల్లా జట్టుకి ఎంపిక కావడం జరిగింది. పెద్దపల్లి జిల్లా ఆర్గనైజిం గ్ సెక్రెటరీ కనుకుంట్ల లక్ష్మణ్, కొమురోజు శ్రీనివాస్,జే. ఎన్.టీ.యూ ఫీజి కల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి,కోచ్ సుదే ష్,జావిద్, సోమశేఖర్, శ్రీనివాస్, కిషోర్ సింగ్,షఫీ పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గాయత్రి విద్యార్థులు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యార్థులు మహారాష్ట్రలో నవంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 18, 19 తేదీలలో కోరుట్లలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలలో పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఏ లాస్య ప్రియ, ఏ మహిత, కె తనీష్ లు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై నట్లు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎ. రజిని దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్, బి. మంజుల అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఉచిత కంటి శిబిరం

**- రేకుర్తికి 21 మంది తరలింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ కేంద్రంలో ఉచిత నేత్రవైద్య శిబిరం గురువారం నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వ హించగా కంటి ఆపరేషన్లకు అవసరమైన 21మందిని కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కు పంపించారు. 21మందికి పరీక్షలు నిమిత్తం ఖర్చయే ఒక్కో వ్యక్తికి రూ. 220/- చొప్పున రూ. 5060/-లను స్థానిక ఎం.బి.బి.ఎస్ డాక్టర్ పి.విజయకుమార్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చగిరి రాము, చౌదవరం లింగమూర్తి, లయన్ ఎండీ. జబ్బర్ ఖాన్,లయన్ శరత్ కుమార్, ముకుంద రాజన్న,గాదె బాలు, అనవేన లక్ష్మీరాజం, చెట్టి చంద్రమౌళి, టెక్నీ షియన్ లయన్ ప్రభాకర్ ఏఎన్ఎంలు భారతి, శ్రీలత,ఆశ వర్కర్లు అమూర్త విజయ,కృష్ణవేణి పాల్గొన్నారు.



## SGF రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు

# ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

సూర్య కరీంనగర్



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించాలని తద్వారా వారు విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు SGF రాష్ట్రస్థాయి అండర్- 14, 17 బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో రకాలుగా లాభాలు చేకూర్తాయని ముఖ్యంగా వారికి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని, క్రీడల ద్వారా విద్యార్థులు ఖ్యాతి గడిస్తారని అన్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ లో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందినటువంటి బి సిద్ధార్థ, బీ.రణధీర్, టీ.ముగ్ధ ఎస్. జస్టిన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారని తెలిపారు. అదే విధంగా జగిత్యాలలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి పోటీలలో అండర్ 14 విభాగంలో సిహెచ్.రియాన్ష్, టి.సాయి అక్షిత్, పి.సహస్ర,బి.మృనాలి, విధాత్రి, జి. సంకృతి ఎంపికైనారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ విజయాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యతపై రైతులు దృష్టి సారించాలి

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

సూర్య తిమ్మాపూర్

పంట దిగుబడిపైననే కాకుండా వాటి నాణ్యత విషయంలోనూ రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట, కొత్తపల్లి, మక్తపల్లి, పర్లపల్లి, మొగిలిపాలెం, పోలంపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కళ్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందు వాటిని ఎండలో ఆరబెట్టాలని, తేమ లేకుండా చూసుకోవాలన్నారు. నాణ్యత విషయంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులను వేయడం జరుగుతుందన్నారు. రైతులకు మేలు చేకూర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని ఆయన గుర్తు చేసారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు.



## ప్రజాసేవలో వైద్యులు ముందుండాలి

**- మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. శ్యాంసుందర్**

**- ఐఎంఏ కరీంనగర్ శాఖ కొత్త కార్యవర్గం బాధ్యతల స్వీకరణ**

సూర్య కరీంనగర్



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో 2025-2026 సంవత్సరానికి సంబంధించిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమం బుధ వారం సాయంత్రం నగరంలోని ఐఎంఏ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎంఏ కరీంనగర్ బిల్డింగ్ ట్రస్ట్ ఛైర్మన్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. శ్యాంసుందర్ హాజరై నూతనంగా ఎన్నికైన ఐఎంఏ కరీంనగర్ బృందాన్ని అభినందించారు. డాక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, వైద్యులు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండాలి. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఐఎంఏకు ఉన్న పాత్ర అపారమైనది. వైద్యులు తమ వృత్తి పరమైన నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించగా ప్రెసిడెంట్‌గా డాక్టర్ ఆకుల శైలజ, సెక్రటరీగా డాక్టర్ ఎన్. మహేశ్ బాబు, ట్రెజరర్‌గా డాక్టర్ నీలిమ, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ ఎల్. వర్షి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు, డాక్టర్ సిహెచ్. ప్రదీప్ కుమార్, డాక్టర్ పి. విద్యాధర రాణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన డాక్టర్ పి. కిషన్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలన్నారు. గత అధ్యక్షులు, సీనియర్ వైద్యులు ఐఎంఏ సేవా కార్యక్రమాలను అభినందించారు. నూతన అధ్యక్షురాలు డాక్టర్ శైలజ మాట్లాడుతూ, సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తాం. వైద్య సేవలో ఉన్నత నిబద్ధతే మా ఐఎంఏ లక్ష్యం అన్నారు. డాక్టర్ ఎ.ఎస్. బి.ఎన్. రావు (గత రాష్ట్ర అధ్యక్షుడు) మాట్లాడుతూ, యువ వైద్యులు ఐఎంఏలో చేరి సేవా కార్యక్రమాలను విస్తరించాలి. ప్రజలతో మమేకం అవ్వడం ద్వారానే వైద్య వృత్తికి మరింత విశ్వాసం వస్తుందన్నారు. సెక్రటరీ డాక్టర్ మహేశ్ బాబు ఐఎంఏ భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఐఎంఏ కు మంచి గుర్తింపు తీసుకొస్తామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ నిర్వహించిన వెలిచాల రాజేందర్ రావు**

సూర్య కరీంనగర్

కరీంనగర్ కారా?నా గడ్డలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు భూమిపూజ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నాడైనా నేడైనా పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది. పేదల సొంతింటి కలను నెరవేర్చగల దమ్మున్నది కాంగ్రెస్ ప్రభుత్వానికే" అని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు పదేళ్లపాటు అధికారంలో ఉన్నా ఒక్క ఇల్లు కూడా నిర్మించలేకపోయారని, పేదలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. భూమిపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి బాలరాజు, గండి శ్యాము, తాండ్ర శంకర్, కాసారపు కిరణ్, గండి గణేష్, గసికంటి కుమార్, జాగిరి సాగర్, నీర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.



## గోరక్షకులపై దాడి...

**- రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి అరెస్ట్‌ను ఖండించిన బిజెపి నేతలు**

సూర్య కరీంనగర్



గో రక్షకులపై కత్తులతో దాడి జరగడాన్ని, అలాగే బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నిరసనలో జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. నిరసన సందర్భంగా బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హిందూ భావాలపై జరుగుతున్న దాడులను ఖండించారు.

## అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం

**- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్**

సూర్య, వీణవంక



వాతావరణంలో అనూహ్య మార్పుల కారణంగా కురుస్తున్న అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వీణవంక మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి పంటలు తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన ధాన్యం ఒక్కసారిగా నేలపాలు కావడంతో రైతన్నల కష్టం, బాధ వర్ణనాతీతం. కళ్ల ముందు పంట నష్టపోవడంతో అన్నదాతలు కన్నీటిపర్యంతమవుతున్నారు. తడిసిన ఈ ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరుగు, తేమ శాతం పేరుతో ఆంక్షలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఐకేపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ప్రభుత్వం రైతుల వద్ద నుండి ధాన్యాన్ని సేకరించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. వాతావరణంలో మార్పులు, అకాల వర్షాల వల్ల పంట నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి తగిన నష్టపరిహారం రైతులు కోరుతున్నారు.

## విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్

సూర్య గన్నేరువరం




పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం గన్నేరు వరం పోలీస్ స్టేషన్లో స్థానిక విజ్ఞాన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థు లకు గన్నేరువరం ఎస్సై జి.నరేం దర్ రెడ్డి ఓపెన్ హౌస్ నిర్వహిం చారు. పోలీస్‌స్టేషన్ నిర్వహణ విభాగాల వారీగా పోలీసులు నిర్వహించే విధులపై అవగాహన కల్పించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఎస్ఐ, స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎల్ఎండి కాలనీ పిఎస్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

సూర్య తిమ్మాపూర్

పోలీస్ అమరవీరుల వారోత్స వాలలో భాగంగా ఎల్ఎండి కాలనీ పిఎస్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఇందులో గౌరవ సిఐ సదన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మోడల్ స్కూల్ పిల్లలకు పోలీస్ స్టేషన్ యొక్క ఫంక్షనింగ్, డయల్ 100, షీ టీమ్స్, భరోసా, సైబర్ అవేర్నెస్, యాంటీ డ్రగ్ అవేర్నెస్, వంటి అంశాలపై పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లలతో డైల్ 100 టెస్ట్ కాల్ చేయించి వారికి డయల్ 100 పై అవగాహన కల్పించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్, లాకప్, మరియు ఇతర విషయాల పై వారికి అవగాహన కల్పించడం జరిగింది. సిఐ పిల్లలతో మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి మంచి నడవడికతో చదువుకుంటూ ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని వారి తల్లిదండ్రుల కలలు నెరవేరుస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.



### మాత శిశు ఆరోగ్య కేంద్రంలో

# పిల్లల ఉచిత గుండె వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని డైస్ లో గురువారం రోజు 0-18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి అపోలో హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత గుండె జబ్బుల వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. ఇట్టి శిబిరానికి కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల నుండి ఆర్ బి ఎస్ కె టీముల ద్వారా 76 మంది పిల్లలు హాజరు అయ్యారని ఇందులో 29 మంది పిల్లలకు గుండె శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారని వారికి అపోలో హాస్పిటల్ హైదరాబాదులో ఉచితంగా గుండె శస్త్ర చికిత్స నిర్వహిస్తారని తెలియజేశారు. ఇట్టి వైద్య శిబిరం తేదీ 24-10-25 న అనగా రేపు కూడా కరీంనగర్ మాత శిశు ఆసుపత్రిలో నిర్వ



హించడం జరుగుతుందని అందుకు ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 80 మంది పిల్లలు వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా పోషకాహారం నరావాసకేంద్రాన్ని, ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ని సందర్శించి అక్కడికి వచ్చిన చికిత్సకు వచ్చిన పిల్లల తల్లి దండ్రులతో మాట్లాడారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాజగోపాల్ రావు, జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన, డిపిఓ స్వామి, డైస్ పీడియాట్రిషన్ డాక్టర్ పవిత రెడ్డి, మేనేజర్ జ్యోతి, అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమూల్ గుప్త పీడియాట్రిక్-కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్ కుమార్ సేన్ సిటి-సర్జన్, వారి బృందము డైస్ స్టాప్, ఆర్ బి ఎస్ కే మొబైల్ హెల్త్ టీమ్స్ స్టాప్ మాత శిశు కేంద్ర స్టాఫ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి

**- చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**- ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు**
**- చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. మండలంలోని గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, గట్టుభూత్కుర్, చిన్న అచంపల్లి, పెద్ద అచంపల్లి, గర్శకుర్తి తాడి జెర్రి, రంగారావు పల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మల్లాపూర్, వెంకంపల్లి, మధురానగర్ గ్రామాల్లో వ్యవసాయ సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నాణ్యమైన



ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, రైతుల కోసం నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు రైతుల వివరాలను నమోదు చేసుకొని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అంబటి రజిత, ఎండిఓ రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న, రాజగోపాల్ రెడ్డి, రోమాల రమేష్, పడితపల్లి కిషన్, చక్రపాణి, శ్రీనివాస్, లక్ష్మణ్, హన్మంత రెడ్డి, మహేష్, ఆనంద్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్‌లో పాల్గొన్న అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**

సమాజ అభివృద్ధిలో పోలీసు పాత్ర చాలా ఆదర్శనీయమైనదని, శాంతిభద్రతలను సంరక్షించడంలో వారి పాత్ర స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్



విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానం నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు బయలుదేరేముందు వారితో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోలీసుల యొక్క విశిష్టతను, సార్థకతను తెలియపరచడానికి ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాంనీ అభినందించారు. శాంతిని పరిరక్షించడంలో, చెడు అలవాట్లకు అడ్డుకట్ట వేయడంలో, యువతను ప్రేరేపించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని సేవలను కొనియాడారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనడం బాధ్యతయుతంగా, స్ఫూర్తిదాయకంగా భావిస్తున్నామని అన్నారు.




## అర్హులైన చివరి లబ్ధి దారుని వరకు ఇళ్లు మంజూరు చేస్తాం

**- ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**
**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

కొత్తపల్లి హవేలీలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కొత్తపల్లిలో మొత్తం 181 ఇళ్లు మంజూరు కాగా15 ఇళ్లకు నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మిగిలిపోయిన అర్హులకు కూడా మంజూరు చేస్తామని స్థానిక నాయకులు వెంటనే మిగిలిపోయిన లబ్ధిదారుల జాబితా తయారు చేసి సంభందిత పత్రాలు ఇవ్వాలని సూచించారు. అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, అబ్దుల్ అలీ, నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, దుబ్బసి కుమార్, చిల్క హనుమత్ రెడ్డి, ఎర్రం కనక రెడ్డి, యస్వడా రాజు, జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, బూసా వీరు, గున్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**- ఎమ్మెల్యే సత్యం**
**- ఎలాంటి కటింగ్ లేకుండా బస్తాలు దిగుమతి చేసుకోవాలి**
**- చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య రామడుగు**

చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొక్కరకుంట రంగసాయి పల్లె ఆధ్వర్యంలో మోతే దత్తోజీపేట శ్రీరాములపల్లి షానగర్ వెదిర గ్రామాలలో ఐకేపీ వద్ద



కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించారు. గత ప్రభుత్వం లోలాగా రైతుల దగ్గర నుండి ధాన్యం ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎలాంటి కట్టింగ్ లేకుండా రైతుల ధాన్యం బస్తాలు రైస్ మిల్లర్లు దించుకోవాలని ఆదేశించారు. రైతులకు ఒక్క పైసా కూడ నష్టం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణరెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిండి సత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి అలిగి చైర్మన్ ఉప్పుల అంజని ప్రసాద్ బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ డైరెక్టర్స్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని తాడికల్, కేశవపట్నం, కొత్తగట్టు, గద్దపాక గ్రామాల్లో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌లు గతంలో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు నిరాశ కలిగించాయి. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో కొనుగోలు జరుగుతుందని అధికారులు హామీ ఇచ్చినా, కాంటాలు సక్రమంగా నడవకపోవడం, మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను అనుసరించకపోవడంతో ప్రక్రియ బండి ముందుకు కదలడం లేదు. దీంతో ధాన్యముకు రక్షణ, రవాణా ఖర్చులను భరించాల్సి వస్తుందని రైతుల వాపోతున్నారు. ఈ సమస్య పై క్షేత్రస్థాయి అధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రైతుల ఆవేదనను గుర్తించిన అధికారులు తక్షణం స్పందించి శుక్రవారం నుంచి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

## నర్సింగాపూర్‌లో కొండచిలువ సంచారం

**- గ్రామ ప్రజల భయాందోళన**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొండచిలువ సంచారంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం రాత్రి సమయంలో నర్సింగాపూర్ పల్లె



శివారులోని రోడ్డుపై కొండచిలువ వెళ్తుండగా ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైతులు గమనించి భయభ్రాంతులకు లోనయ్యారు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో కొండచిలువ సంచరిస్తుండటంతో గ్రామ ప్రజలు ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా తక్షణమే స్పందించి సంబంధిత అటవి శాఖ అధికారులు ఆ కొండ చిలువను పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరారు. ప్రజలు ఆందోళన చెందకుండా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రమాద భీమా క్లైమ్ అందజేత

**సూర్య తిమ్మాపూర్**

శ్రీరామ పురుషుల పొదుపు సహకార సంఘం మహాత్మానగర్ సభ్యుడైన పోలవేని గట్టయ్య ఇటీవల కాలంలో ప్రమాదంలో మరణించినారు. వారి నామినీ పూలవేని సాయిశరన్‌కి ప్రమాద భీమా క్లైమ్ 2,00,000 రూపాయలు శ్రీ రాజరాజేశ్వర పొదుపు పోరండ్ల సమితి అధ్యక్షులు మాధన వీరయ్య, సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిలగాని గణేష్ పాలకవర్గ సభ్యులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మడుపు అనంతరెడ్డి, వడ్లకొండ చంద్రయ్య, అడిచెర్ల కనుకమల్లు, గుంటుకు కనుకయ్య, వడ్లకొండ రామకృష్ణ, మునిగంటి రాజేందర్, కొండ శ్యాం, కంటె పర్శరాములు, ఎర్రం సాగర్, సంఘం అకౌంటెంట్ కొట్టాల నాగరాజు సమక్షంలో అందజేయడం జరిగింది.



# సాంప్రదాయాలకు... జీవం పోసి..

తెలంగాణ సాంస్కృతిక జీవన విధానాన్ని, సంస్కృతి సాంప్రదాయాలకు జీవం పోసి నేటి తరానికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అధికారులు సైతం కృషి చేస్తున్నారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి వినూత్న నిర్ణయాలతో పట్టణంలోని పలు డివైడర్లు, ప్రభుత్వ కార్యాలయాల గోడలు తెలంగాణ సంస్కృతి, సప్రదాయాలకు అద్దం పట్టే చిత్రమాలికలతో కనివిందు చేస్తున్నాయి. బతుకమ్మతో వచ్చే మహిళలు,వ్యవసాయ పనుల కోసం ఎడ్ల బండి పై వెళుతున్న రైతు, జానపద కళలు ప్రతిబింబించేలా వేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. కనుమరుగవుతున్న నాటి తెలంగాణ సాంప్రదాయాలకు జీవం పోసి నేటి తరానికి అందించేందుకు అందమైన రంగురంగుల బొమ్మలు వేసి పట్టణంలో కొత్త కళను తీసుకు వస్తున్న కలెక్టర్ పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

- మాటూరి రంజిత్, సూర్య ఫోటోగ్రాఫర్. కరీంనగర్







## ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి

-వారికి బ్యాంకు ఖాతా, లింకేజీ కల్పించాలి - మహిళల అక్షరాభ్యాసం పూర్తి చేయాలి

- పేద గర్భిణీ, పిల్లలను దత్తత తీసుకోవాలి, పౌష్టికాహారం అందించాలి - సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేయించాలి

-సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ -సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష - హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజర య్యారు. ముందుగా పలువురికి పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడారు. సెర్ప్ ప్రతిజ్ఞ ప్రకారం అందుకున్న విజయాన్ని అందరికీ పంచుదాము అనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద పేద మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానాలకు



తీసుకెళ్లలనేదే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోని పేద మహిళలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో చేర్పిం చాలని, వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఎదిగేలా మద్దతు ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జీలకు భవనాలు ఉండాలని, సభ్యులందరూ అక్షరాభ్యాసం పూర్తి చేయాలని, వృద్ధ మహిళల, దివ్యాంగుల, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్, మండలానికి ఒక ఆర్టీసీ బస్సు ఇప్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పేద గర్భిణీలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలను దత్తత తీసుకుని వారికి పోషకాహారం అందించాలని పిలుపు ఇచ్చారు. ఎస్ హెచ్ జీలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చూడాలని ఆదేశించారు. దీంతో మిగతా వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రుణాల రికవరీలో



జిల్లా రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉండాలని ఆకాంక్షిం చారు. రానున్న ఉగాదిలోగా జిల్లాలోని మహిళలందరూ కనీసం చదువుకొని తమ బ్యాంకు ఇతర అన్ని కార్యకలాపాలు పూర్తి చేసుకునేలా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలుగా చేరాలని, వారు ఆర్థికంగా ఎదగా లని, విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని మహిళా సంఘాలకు 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించామని, పేద ఎస్ హెచ్ జీ సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇప్పటిదాకా ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 10 కోట్లు ఇచ్చామని, వీఓ బిల్డింగ్స్ నిర్మాణానికి కృషి చేస్తామని, పెట్రోల్ బంక్, సోలార్ పవర్ యూనిట్ ఇతర పనులు పూర్తి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్ డిఓ శేషాద్రి అడిషనల్ డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరవరం పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ

- సీసీటీఎన్ఎస్ వినియోగం, పెండింగ్ కేసులపై సీపీ గౌష్ ఆలం ఆదేశాలు

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గురువారం గన్నేరవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, ఆవరణలోని స్వాధీనం వాహనాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సమన్లు, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య తదితర సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి పట్టు సాధించి వాటిని విధుల్లో విరివిగా వినియోగిం చాలని సూచించారు.ఎఫ్ఐఆర్ ఇండెక్స్,



పెండింగ్ కేసులపై సమీక్షించి వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టడంతో పాటు స్టేషన్ పరిధి గ్రామాలను సెక్టార్లుగా విభజించి అధికారులను కేటాయించాలన్నారు. కొత్త కానిస్టేబుళ్లు అన్ని విధులను సీనియర్ల ద్వారా అభ్యసించాలని సూచించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిఘా మెరుగు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలో ఎస్సై నరేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహి ళలు, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోళీ పోటీలు నిర్వహించారు.కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోళీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవ ల్లులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, NMBA కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఘనంగా గోదావరి హారతి

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం రెండవ రోజు గురువారం స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు, వాసవీ మహిళా మండలి సభ్యులు, తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు, శ్రీవల్లి సేవ గ్రూప్ పెద్దపెల్లి , దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు దేవాలయం నుండి మేళతాళాలతో, హరినామ సంకీర్తనలతో బయలుదేరి గోదావరి నదిని చేరుకున్నారు. గోదావరి మాతకు విశేష పూజలు నిర్వహించిన అనంతరం గోదావరి నదిలో దీపాలు వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఎదులాపురం మహేందర్ , బొల్లారం పోచయ్య , స్తంభంకాడి గణేష్, గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

# బీర్పూర్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

**- 1 కోటి రూపాయల నిధులు మంజూరుకు తన వంతుగా కృషి చేస్తా - దేవాలయాల్లో రాజకీయాలకు స్థానం లేదు**

**- సేవ చేయాలని లక్ష్యం తోనే రాజకీయాల్లోకి వచ్చాను - జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. గురువారం బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానాల్లో రాజకీయాలకు స్థానం లేదు, రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తా అన్నారు. బీర్పూర్ లక్ష్మీ నరసింహా స్వామి



ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా అన్నారు. భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు. బీర్పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తా అని,టూరిజం శాఖ మంత్రి తో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని,పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 1 లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఈఓ, శ్రీనివాస్,ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్,యశోద రమేష్ ,గుమ్మడి రమేష్, పూదూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ,చెన్న గంగాధర్, స్మార్ట్, భీమనాతి లవన్,అల్లెపు సురేందర్, మండల నాయకులు ,తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసి లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా యమద్వితీయ వేడుకలు

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో యమద్వితీయ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. యమద్వితీయ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం నకు అనుబంధ దేవాలయమైన శ్రీయమధర్మరాజు వారి దేవాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, మన్యుసూక్తం, ఆయుష్యసూక్తంతో అభిషేకం, ఆయుష్య హెూమం, హారతి, మంత్రపుష్పం ఇత్యాది కార్యక్రమాలను దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు ఎదులాపురం మహేందర్ , బొల్లారం పోచయ్య, స్తంభం కాడి గణేష్, గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సూపరింటెండెంట్ ధ్యావల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పదవికి నామినేషన్ వేసిన గాదె కార్తిక్ సాయి

**సూర్య జగిత్యాల అర్బన్**



కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాదె వేణుగోపాల్ కుమారుడు గాదె కార్తిక్ సాయి గురువారం రోజున డైరెక్టర్ పదవికి పోటీ చేయడానికి నామినేషన్ వెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, ఆనందం, బిట్టు, సన్నీ , శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎస్‌ఏ - 1 (అర్ధ వార్షిక) పరీక్షలు

**సూర్య హుజురాబాద్**

2025-26 విద్యా సంవత్సరానికి గాను నేటి నుండి 31 వ తేది వరకు ఎస్ఏ-1 (సమ్మేటివ్ అసెస్ మెంట్) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ తెలిపారు. 24వ తేది శుక్రవారం తెలుగు, గణితం, 25 వ తేది శనివారం హిందీ భౌతిక శాస్త్రము, 27వ తేది సోమవారం తెలుగు, ఆంగ్లము, జీవశాస్త్రము, 28వ తేది మంగళవారం ఆంగ్లము, సాంఘిక శాస్త్రము, 29వ తేది బుధవారం గణితము, తెలుగు, 30వ తేది గురువారం ఈవీఎస్, సామాన్య శాస్త్రము, హిందీ, 31వ తేది శుక్రవారం తెలుగు, హిందీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు 9.30 నుండి 12 గంటల వరకు, 6 నుండి 10వ తరగతి వరకు 9.15 నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, 7, 9వ తరగతి పిల్లలకు 1.15 నుండి 4 గంటల వరకు జరుగునని తెలిపారు.



## అందుబాటులో ఉన్నత విద్యను ప్రభుత్వం అందిస్తుందంటూ పాలాభిషేకం

**- గంగాధరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పై విద్యార్థుల హర్షం**

**సూర్య గంగాధర**

గంగాధర మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల్లో పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందని వివిధ ప్రభుత్వం, ప్రవేటు పాఠశాలల,కళాశాలల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు డిగ్రీ విద్య కోసం కరీంనగర్, జగిత్యాల వంటి పట్టణాలకు వెళ్లి చదువుకోవడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది కావడంతో చాలామంది పేద విద్యార్థులు చదువును ఇంటర్మీడియట్ తోనే ఆపేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందన్న సదుద్దేశంతో మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించడం ఆనందంగా ఉందన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు విద్యార్థుల కృతజ్ఞతలు తెలిపారు.

## శిలాఫలకాలపై అతికివేసిన పేపర్లు తొలగింపు

**సూర్య సెంటినరీ కాలనీ**



**సూర్య ఎఫెక్ట్**

పలు శిలాఫలకాలపై అతికివేసిన పేపర్లను గురువారం తొలగించారు. శిలాఫలకాలపై అతికివేసిన పేపర్లు తొలగించేదెవరూ...? ఎన్నికల కోడ్ లేదు కదా...! అనే సూర్య కథనం ప్రచురించడం జరిగింది. పన్నూరు పంచాయతీ సెక్రటరీ భూక్య ప్రేమలత స్పందించి వీటిని తొలగించారు.

### హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి.

**- విద్యార్థిని అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్.**

**సూర్య రామడుగు**



ఎస్జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-17 హ్యాండ్ బాల్ పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి గంధం విక్కీ సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో బుధవారం జరిగిన పోటీల్లో కరీంనగర్? జట్టు తరపున ఆడి రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. గురువారం స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పీఈటీ సాయికృష్ణ విక్కీని అభినందించారు.

### మందుల కంపెనీ యజమానికి 40,000 జరిమానా

## లేదా ఒక వారం జైలు శిక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన జేపీ డ్రగ్స్ అనే కంపెనీ యజమానికి రూ 40,000 జరిమానా, లేదా ఒక వారం జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీనిజ గురువారం తీర్పు చెప్పినట్లు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తెలిపారు. 2023 సంవత్సరం నవంబర్ నెలలో తనిఖీల్లో భాగంగా పాంటోప్రజోల్ అనే మందు శాంపుల్ తీసి టెస్టింగ్ నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించారు. ఆ మెడిసిన్ నాణ్యత లేనిదిగా ల్యాబ్ నుంచి రిపోర్టు రావడంతో డ్రగ్ ఇన్స్పెక్టర్ కంపెనీ యజమానిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కంపెనీ యజమానికి 40,000 జరిమానా, అది చెల్లించని పక్షంలో వారం రోజులు జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరించారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల రెండవ విడత ఆర్డర్లను వెంటనే అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇందిరా మహిళా శక్తి చీరల రెండవ విడత ఆర్డర్లను పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధిఅవకాశం కల్పించాలంటూ సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సేర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పవర్లూమ్,అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించడంలో భాగంగా టేస్కో ద్వారా సిరిసిల్లలో ఉత్పత్తి చేయిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల మొదటి విడత ఆర్డరు ఇవ్వడం జరిగిందని దీనివలన కార్మికులకు ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు వస్తున్నాయని అన్నారు.ఆర్డర్ ప్రారంభంలో కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం ఉత్పత్తిలో వేగం పుంజుకుందని,90 శాతానికి పైగా వస్త్రం ఉత్పత్తి పూర్తయినందున రెండో విడత ఆర్డరును ఇప్పించి సిరిసిల్లలో పవర్లూమ్,అనుబంధరంగాల కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

## కేజీబీవి పాఠశాలలను ఆకస్మంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాము

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని నూక పల్లిలో మండల పరిషత్ పాఠశాలను తాటిపల్లి కేజీబీవీ పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి రాము ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు అనంతరం ఆయన విద్యార్థులను మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ జయసింహారావు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు

### కర్ణవేదనం,పుట్టిన రోజు వేడుకలలో పాలుగొన్న మాజీ సర్పంచ్

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ కి చెందిన మండల సర్వేయర్ లు అనిల్ కుమార్- రాధిక కూతురు శ్రీవిహ గౌడ్ కర్ణావేదనం, కుమారుడు వివన్ రాజగౌడ్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, కొప్పుల రవీందర్ రావు-అనిత పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలలో రాణించిన విద్యార్థులు

**సూర్య రాయికల్**





వైష్ణవ ఠాకూరా ఫౌండేషన్,గో సేవ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షల నిర్వహణలో భాగంగా ఫస్ట్ లెవెల్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్స్ పూర్తి చేసుకొని స్టేట్ లెవెల్ కి జగిత్యాల జిల్లా నుండి 94 మంది సెలెక్ట్ కాగా రాయికల్ లోని రెండు పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థులు స్టేట్ లెవెల్ కి ఎంపికయ్యారు.స్టేట్ లెవెల్ ఎగ్జామ్ ఈనెల 26వ తేదీన కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ నారాయణగూడలో జరగనుందని జగిత్యాల జిల్లా గో-సేవ ప్రముఖ్ బీరెల్లి సంతోష్ రాయికల్ ఖండ గో-సేవా ప్రముఖ్ శ్రీగద్దె సుమన్ తెలిపారు.ప్రభుత్వ బాలుర పాఠశాల నుండి కొత్తపల్లి శ్రీరాం,వివేకవర్థిని పాఠశాల నుండి దొంత శ్రీనిధి,కడకుంట్ల మన్విత్ లు ఎంపికైనట్లు వారు తెలిపారు.

# ఇదేమి విచిత్రం..... భూసేకరణలో సగం గ్రామాన్ని వదిలేశారు

## - రెండు రెవెన్యూ విలేజ్ లు... ఒక గ్రామపంచాయతీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

అర్జీ-3 డివిజన్ రామగిరి మండలం రాజాపూర్ గ్రామాన్ని , ఇక్కడి వ్యవసాయ భూములను సేకరించడానికి సింగరేణి యాజమాన్యం ముందుకు వచ్చింది. సుమారు 444 ఎకరాల భూమిని, గ్రామాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు రిక్వెషన్ ఇచ్చారు. ఇక్కడ మాత్రం రాజాపూర్ గ్రామాన్ని సగం తీసుకోవాలని సింగరేణి నిర్ణయించింది. వివరాల్లోకి వెళితే... బుధవారం పేటలోని రాజాపూర్ తో పాటు పాత ఆదివారం పేటలోని రాజాపూర్ లను కలిపి నూతన రాజాపూర్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బొగ్గు నిల్వలు ఉన్నాయని దృష్టితో ముందు జాగ్రత్తగా ఈ గ్రామాన్ని తీసుకోవాలని




యజమాన్యం నిర్ణయించింది. కానీ ఇక్కడ బుధవారం పేటలోని రాజాపూర్ లో 35 ఎకరాలలో ఉన్న గృహాలను తీసుకోవాలని రిక్వెషన్ ఇచ్చారు. ఈ గ్రామాన్ని కలుపుకొని ఉన్న ఓల్డ్ ఆదివారం పేటలోని రాజపూర్ లో 32 ఎకరాలలో భూములలో ఉన్న గృహాలను తొలగించడానికి నిర్ణయం జరగలేదు. దీంతో గ్రామస్తుల నుండి నిరసన వ్యక్తం అవుతుంది. ఒక గ్రామ పంచాయతీలో గ్రామాన్ని విడగొట్టి కొద్ది భాగం గ్రామాన్ని తీసుకోవడంపై గ్రామస్తులు ఆగ్రహారం వెలిబుచ్చారు.

**గ్రామాన్ని సగం తొలగిస్తే అడ్డుకుంటాం ...**
**- మాజీ సర్పంచ్ పాశం ఓదేలు**



రాజాపూర్ గ్రామం పంచాయతీలో సగం భాగాన్ని వదిలివేయవద్దు. ఓల్డ్ ఆదివారం పేట గ్రామంలోని రాజాపూర్ లో 32 ఎకరాల గృహాలు ఉన్నాయి. వీటిని భూ సేకరణ చేయకుండా సింగరేణి యాజమాన్యం బ్రిటిష్ పరిపాలన చేయాలని చూస్తుంది. ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది.

# ఓదేడు గ్రామంలో భారీ దొంగతనం

## - 2 లక్షల 80 వేల రూపాయల నగదు

## - 11 తులాల బంగారం అపహరణ

**సూర్య, ముత్తారం**



ఓదేడు గ్రామంలో భారీ దొంగతనం. ముత్తారం మండలంలోని ఓదేడు గ్రామంలో గుజ్జ జగ్గా రావు ఇంట్లో దొంగతనం జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు గుజ్జ జగ్గారావు అక్టోబర్ 2 న గోదావరిఖనిలో ఉండే కొడుకు ఇంటికి వెళ్లి అక్టోబర్ 23 గురువారం రోజున తిరిగి వచ్చి చూడగా మెయిన్ గేటు తాళం వేసి ఉంది. ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి ఇంట్లో ఉన్న 2 లక్షల 80 వేల రూపాయలు, 11 తులాల బంగారాన్ని అపహరించుకపోయినట్టు తెలిపారు. ఊరికి వెళ్లి 20 రోజుల తర్వాత రావడంతో ఏ రోజున దొంగతనం జరిగిందో తెలియకుండా పోయినది. విషయం తెలుసుకున్న మంథని సీఐ రాజు, ముత్తారం ఎస్ఐ రవి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.



# గోరక్షకుడిపై దాడిని ఖండిస్తూ బీజేపీ నిరసన

**సూర్య, సిరిసిల్ల టౌన్**

గో రక్షకుడు ప్రశాంత్‌పై జరిగిన కాల్పులకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు,బిజెపి నాయకులు శాంతియుతంగా డీజీపీ ఆఫీసుకు వెళు _న్న క్రమంలో వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్లలో పట్టణ బిజెపి శాఖ నిరసన వ్యక్తం చేసింది.గో రక్షకుడైన ప్రశాంత్‌పై జరిగిన కాల్పులు హిందూ సమాజ హృదయాన్ని చీల్చిన ఘటనపై బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తుండగా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, కార్యకర్తలు శాంతియుతంగా డీజీపీ కార్యాలయానికి తరలి వెళ్తున్న క్రమంలో వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ బిజెపి శాఖ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశంలో గోవులను పూజించే గొప్ప సంస్కృతి కలిగిన దేశం అని అలాంటి దేశంలో గోవులను రక్షించే క్రమంలో గో రక్షకుడు ప్రశాంత్ పై దుండగులు దాడి చేయడం హేయమైనా చర్యఅని అన్నారు.ప్రశాంత్ పై జరిగిన దాడిని నిరసిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు,కార్యకర్తలు డిజిపి ఆఫీసుకు ఫిర్యాదు చేసేనందుకు వెళ్లగా పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.ఇలాంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ భయపడే పార్టీ కాదనీ, హిందుత్వాన్ని అవమానించే ప్రతి ప్రయత్నానికి రోడ్డుమీదే సమాధానం చెబుతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడెపు రవీందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్,గుడూరి భాస్కర్,మహిళా మోర్చా నాయకురాలు వేముల వైశాలి,అంకారపు రాజు,శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీహరి,శ్రీధర్గురుగు శ్రీనివాస్,నరేష్, భాగయ్య,పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్,సూరం వినయ్,కోడం రవి,విష్ణు, దేవరాజు,శేఖర్,గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ అంటేనే ప్రాణదానం

## - జోనస్ మెడికల్ ఆఫీసర్ డా ఎ. వి గిరిసింహారావు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ ఆర్టీసీ జోనస్ వర్క్ షాపులో ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులకు జోనస్ మెడికల్ ఆఫీసర్ డా ఎ. వి గిరిసింహారావు ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సాలమన్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో మమేకమై పనిచేసే మన కార్మికులు%౯% తప్పనిసరిగా సీపీఆర్ అవగాహన పెంచుకోవాలని సూచించారు- సీపీఆర్ ప్రాణదానంతో సమానమని ప్రతి ఉద్యోగి హెల్త్ వాలంటీర్ గా మారాలని కోరారు-డా. శైలేంద్ర సీపీఆర్ విధానం గురించి వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు.వర్క్స్ మేనేజర్ ప్రణీత్,డా .వసుధ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఓసీపీ-1 కన్వేయర్ ఆపరేటర్ కొండ్ర రాధాకృష్ణకు ఘనంగా సన్మానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ సి.ఈ.ఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్న భూపాలపల్లి ,ఆర్.జి 3 ఏరియా ల ప్రాంతీయ స్థాయి సాంస్కృతిక పోటీలలో నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో రెండు ఏరియాల కళాకారులు రాధాకృష్ణ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కవ్వంపల్లి స్వామి,పర్స శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాధాకృష్ణ ఒక క్రమశిక్షణ కలిగిన క్రీడా, కళాకారుడని, 1992 లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి కళలలో రాణిస్తూనే క్యారంబోర్డు,టేబుల్ టెన్నిస్, హాకీ క్రీడాకారుడిగా రాణించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని పలు పతకాలు సాదించడాని, కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో జానపద గాయకుడిగా,గజల్ గాయకుడిగా పాల్గొని పతకాలు సాదించడాని కొనియాడు తూ ఉద్యోగ విరమణ పేరుతో ఒక మంచి కళాకారుడిని కోల్పోవడం బాధాకరమైన ఉద్యోగ విరమణ అనేది అనివార్యమని అన్నారు.కాగా ప్రాంతీయ స్థాయి సాంస్కృతిక పోటీలలో కళాకారుల ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కళాకారులు ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్స శ్రీనివాస్, నిరీక్షణ క్రియేషన్స్ బాద్యులు పి.చంద్రపాల్, మేజిక్ రాజా లతోపాటు జవ్వాజి.అంజి,దేవయ్య, కే.ఎల్.ఎన్.ప్రసాద్,సదానందం,తాళ్లపల్లి నారాయణ, ఆడిచర్ల శ్రీనివాస్,మహేందర్,రాయమల్లు లతోపాటు రెండు ఏరియా ల కళాకారులు పాల్గొని రాధాకృష్ణ కు శుభాకాంక్షలు తెలియచేసారు.

# 26 న మెగా జాబ్ మేళా - 2025 ను విజయవంతం చేయండి

## - సీ%డ%ఎండీ నేనావత్ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బెల్లంపల్లి గౌరవ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్. బలరామ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ, నోబుల్ ఎంపవర్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా - 2025" ను 26 అక్టోబర్ 2025 ఉదయం 8.30 గంటలకు బెల్లంపల్లి ఏఎంసీ క్రీడా మైదానంలో నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాకు మందమర్రి, బెల్లంపల్లి, పరిసర ప్రాంతాల నుండి సుమారు 7,000 మంది నిరుద్యోగ యువత హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు 70 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని వివిధ రంగాలలో నియామకాలు చేపట్టనున్నాయి. ఆయన ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి సహకారంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతోంది. ఈ వేదిక ద్వారా యువత సుదూర ప్రాంతాలకు వెళ్లకుండానే తమ స్వస్థలంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశాన్ని కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా స్థానిక యువత భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారే దిశగా ఇది ఒక పునాది రాయిగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



లమొగలుర్తూరు ముద్దుబిడ్డ యంగ్ రెబల్ స్టార్, సినీ హీరో ప్రభాస్ జన్మదినం పురస్కరించుకొని గురువారం పట్టణంలో ప్రభాస్ వీరాభిమాని చాతల శివ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ రెబల్ స్టార్ కృష్ణరాజు వారసుడిగా సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ప్రభాస్ కోట్లాది అభిమానులను సంపాదించుకున్నారని, ప్రతి ఒక్కరూ గర్వపడేలా సినిమాలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడు నిరూపించు కొని తనకంటూ సినీ పరిశ్రమలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రభాస్ రానున్న రోజుల్లో మరిన్ని బ్లాక్ బస్టర్ సినిమాలు సినిమాలు చేయాలని , ప్రభాస్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు పూసల రాకేష్, నిట్టూరి నిఖిల్, ఎలిగేడి ప్రశాంత్, జానీ, వేణు, సందీప్, శ్రీనివాస్.. రాజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం - క్షేత్ర దినోత్సవం

**సూర్య, చొప్పదండి**

రైతు స్థాయిలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించాలని సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం (క్వాలిటీ సీడ్ ఇన్ ఎవరీ విలేజ్ క్యూ ఎస్ ఈ వి- అనే కార్యక్రమ%శీ% ద్వారా సరఫరా చేయడం జరిగిందని ఏ ఓ వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని చంద్రమౌళి వరి క్షేత్రం లో క్షేత్ర దినోత్సవం సందర్భంగా, జె జి ఎల్ -24423 రకంలో విత్తనోత్పత్తి గాను వారు తీసుకున్న జాగ్రత్తలను తోటి రైతుల కు వివరించారు.అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్ మాట్లాడుతూ రైతు స్థాయిలో లో విత్తనోత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలు, వరిలో పురుగుల,తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్తలు డా. జి. ఉషారాణి, ఇ. ఉమారాణి మాట్లాడుతూ విత్తనోత్పత్తి క్షేత్రాల్లో బెరుకుల తీసివేత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ,వ్యవసాయ విస్తరణ అధికారి కవిత రైతులు పాల్గొని వారు స్వయంగా ఉత్పత్తి చేసిన ఇదే విత్తనాన్ని రానున్న పంట కాలానికి వినియోగిస్తామని వారి సుముఖతను తెలియజేసారు.

# కోర్టు ఆదేశాలతో రూ.63.87 కోట్ల పీఆర్.పీ నిధులు విడుదల

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి పర్మామెన్స్ రిలేటెడ్ పే ( పీ.ఆర్.పీ) డబ్బులు హైకోర్టు ఆదేశాలతో మంజూరయ్యాయి. 2007- 08 నుంచి 2013-14 వరకు పీ.ఆర్.పీ డబ్బులు చెల్లించడం లేదని మాజీ అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. డబ్ల్యు.పి నెంబర్ 11700/2022 కేసు ద్వారా విజయం సాధించారు. దీంతో ఈ నిధులను ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రెటరీ మంజూరు చేసి, చెల్లించాలని సింగరేణి సీ%డ%ఎండీ ని ఆదేశించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

## - రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - సుల్తానాబాద్**



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. అనంతరం సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటకు కనీస మద్దతు ధర పట్టిక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో సన్న వడ్లకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రులు ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని పట్టని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పంటల మార్పిడి వల్ల సారవంతమైన భూములు తయారు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రైతులు పంటల మార్పిడి పై దృష్టి సారించాలని కోరారు. ఐకెపి సెంటర్ లో ఉన్న చోట్ల కూడా పిఎసిఎస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణు, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఏవో పైడితల్లి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకాంత్, తహశీల్దార్ రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, ఉస్తేం గణేష్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, కల్లేపల్లి జానీ, ముస్త్యాల రవీందర్, పలువురు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సై రవికుమార్ పిలుపు మేరకు యువకుల రక్తదానం

**- పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో రక్తదానం చేసిన యువకులు**

**- ముత్తారం యువతను అభినందించిన ఎస్సై ఎన్. రవికుమార్**

**సూర్య ముత్తారం**



ఎస్సై రవికుమార్ పిలుపు మేరకు రక్తదానం చేసిన యువకులు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మంథని సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముత్తారం మండలానికి చెందిన యువకులు సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను ముత్తారం ఎస్సై ఎన్. రవికుమార్ అభినందిస్తూ సామాజిక బాధ్యతా భావాన్ని ప్రశంసిం చారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్. రవికుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యంగా భావించాలన్నారు. రక్తదానం చేయడం అత్యంత పుణ్యకార్యం, ఇది ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని యువత సమాజ ంలో సేవా కార్యక్రమాల్లో ముందుండడం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ తరం యువకులు సమాజానికి, దేశానికి సేవ చేయాలనే తపన కలిగి ఉండాలని, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సేవ వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ సమాజంలో చైతన్యం తీసుకు రావాలని సూచించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ద్వారా పోలీసు విభాగం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ ప్రజల్లో జాతీయ స్ఫూర్తి పెంపొం దించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన యువకులకు పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఏసిపి మడత రమేష్, మంథని సీఐ రాజు తదితర పోలీసు అధికారుల చేతులమీదుగా ప్రశంసపత్రాలు అందజేసి వారి సేవా భావాన్ని కొనియా డారు. రక్తదానం మహాదానం అనే నినాదంతో యువత సమాజ సేవలో ముందడుగు వేయడం ప్రశంసనీయమని పాల్గొన్న అధికారులు తెలిపారు.

## సిఐటియు నూతన మండల కమిటీ

**- అధ్యక్షులుగా తాండ్ర అంజయ్య**

**సూర్య - సుల్తానాబాద్**

సిఐటియు మండల శాఖ జనరల్ బాడీ సమావేశం స్థానిక ఐబి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు, సమావేశానికి,ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు హాజరై మాట్లాడుతూ, నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడే సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజులు పెద్దపల్లి పట్టణంలో నిర్వహిస్తామని, మహాసభల నిర్వహణకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీని ఎన్నుకు న్నారు, మండల కన్వీనర్ గా తాండ్ర అంజయ్య, కమిటీ సభ్యులుగా బ్రహ్మ చారి, పూసాల సంపత్,మాతంగి రాజమల్లు, భగవాన్, ప్రశా%శీ%త్, ఆరేపల్లి సురేష్, ఎండి,మంజూర్, ఆవునూరి కుమార్, పోగుల తిరుపతి, గున్నాల అన్నపూర్ణ, తుడిచెర్ల స్వరూప, నరసింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## పెద్ద లింగాపూర్ సర్కార్ ధవాఖానకు త్రీ పేజ్ విద్యుత్ సౌకర్యం వెంటనే కల్పించాలి.

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి. గన్నేరం నర్సయ్య.**

**సూర్య. ఇల్లంతకుంట.**



మండలం లోని పెద్ద లింగాపూర్ లోని సర్కార్ దవాఖాన భవనం కు త్రీ పేజ్ విద్యుత్ సౌకర్యం వెంటనే కల్పించాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, సమస్యలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కోటి రూ.56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జనవరి మాసంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ప్రారంభించడం జరిగిందిని,అన్ని లక్షలు ఖర్చు చేసి నిర్మించి మౌలిక వసతుల సదుపాయాలు కల్పించకపోవడం చాలా బాధాకరమని, నిరంతరం విద్యుత్ సరఫరా లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచవలసిన వ్యాక్సిన్ మండల కేంద్రంలో నుండి తేవడం జరుగుతుందన్నారు.ఆరోగ్య కేంద్రంలో నిరంతరం విద్యుత్ లేకపోవడమేనని అన్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య%శీ% చేస్తున్నారా అని ప్రశ్నించారు. సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెద్ద లింగాపూర్ చుట్టుపక్కల సుమారు 7 గ్రామాల ప్రజలు నిరంతరం ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని, అనతి కాలంలోనే ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రజలకు మంచి సేవలు అందిస్తుందని ప్రజలు గుర్తించారని తెలిపారు. నిరంతర విద్యుత్ లేక పిల్లలకి ఇచ్చే వ్యాక్సిన్ నిలువ చేసేందుకు ఫ్రిజ్ కు నిరంతరం విద్యుత్ లేకపోవడం వల్ల ప్రజలుచాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని,ప్రజాప్ర తినిధులు, అధికారులు స్పందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల ఎల్లయ్య, బాబు, అజయ్,వెంకటేష్, శ్రావణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య- సుల్తానాబాద్**



పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన మేరుగు సుగుణమ్మ ఇటీవల గుండె పోటుతో మరణించిగా గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, వార్త పత్రిక సీనియర్ జర్నలిస్టు మేరుగు యాదగిరి, మెరుగు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోలం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, డి. రాజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, అంతటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ మినహాయించాలి

**సూర్య పెగడపల్లి**

విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 (2) ను సవరించి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని బతికపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్లాడి భారతి సన్మాన కార్యక్రమంలో. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య హక్కు చట్టం అమలు కాకముందు 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని సవరణ చేయాలన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న భారతి సేవలను కొనియాడి, ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సులోచన, ప్రధానోపాధ్యాయులు లలిత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాణి పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునీందర్, శ్రీధర్, అబ్దుల్ జమీల్ ,రమేష్, నరేష్ మంజుల పాల్గొన్నారు.

## రేకొండలో ఉపాధి హామీ గ్రామసభ.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ ప్లానింగ్ ప్రాసెస్ లో బాగంగా 2026బి2027 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనుల్లో భాగంగా రేకొండలో ఏర్పాటుచేసిన ఉపాధి హామీ గ్రామ సభకు హాజరైన ఎంపీడీవో విజయ్ మార్, ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ప్రతి ఒక్క జాబ్ కార్డు ఉన్న వారికి పనులు కల్పించాలని ఆయన అన్నారు. వ్యవసాయ భూములు ఉన్న రైతులు వ్యవసాయ భూమిలో ఉపాధి హామీ లో భాగంగా పశువుల పాక నిర్మించుకోవచ్చని, వ్యవసాయ బావుల దగ్గరకు వెళ్లడానికి ఉపాధి హామీ లో ,రోడ్డు నిర్మాణం చేసుకోవచ్చని, రైతులు అందరూ అందుకు సహకరించాలని, ఉపాధి హామీ కూలీ డబ్బులు తమకున్న బ్యాంకు ఖాతాలలో జమ అవుతాయని, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటాలని వాటిని సంరక్షించుకోవడంలో అందరి బాధ్యత ఉండాలనీ, ఆయన అన్నారు. ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్ , ఏపీవో రాజు, సెక్రటరీ గోదారి అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపగోని తిరుపతి, కారోబారి రాజు, మేటీలు రేస్మ, రైతులు, ఉపాధి హామీ కూలీలు, అధికారులు, గ్రామస్తులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఓగులాపూర్ జిపి మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు స్వాహా.

**- పం. కార్యదర్శి సయ్యద్ ముక్తార్ అహ్మద్ అరెస్ట్,రిమాండ్.**

**- ఎస్సై సిరిసిల్ల అశోక్.**

**సూర్య.ఇల్లంతకుంట.**




ఇల్లంతకుంట మండలం లోని ఓగులాపూర్ గ్రామపంచాయతీ చెందిన మాజీ పంచాయతీ కార్యదర్శి అయినా సయ్యద్ ముక్తార్ అహ్మద్ పై కేసు నమోదు అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపాడు.ముక్తార్ ప్రస్తుతం వీర్నపల్లి మండలంలో ని గ్రామంలో విధులు నిర్వహిస్తున్నాడు.గతంలో ఓబులాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సమయంలో 2025 జనవరి నుండీ మే నెల వరకు వరకు ఓగులాపూర్ గ్రామపంచాయతీ నందు పనిచేస్తున్న 5గురు మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేదని గతంలో కలెక్టర్ కు మల్టీపర్పస్ వర్కర్లు విజ్ఞప్తి చేసినట్లు,ఆ విషయంపై పంచాయతీరాజ్ జిల్లా అధికారులు విచారణలో సదరు పంచాయతీ సెక్రెటరీ మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వకుండా రూ.1,42,000. లు తానే ఐదు చెక్కుల ద్వారా డ్రా చేసుకొని తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు విచారణలో తేలినట్లు అధికారులు తెలిపినట్లు,ఈ విషయం గురించి మండల పంచాయతీ అధికారి అయినా మాణిక్యరావు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేయడం జరిగిందని, తగిన సాక్షాధారాలు సేకరించిన తర్వాత గురువారం పంచాయతీ కార్యదర్శి ముక్తార్ అహమ్మద్ ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివిన వైద్య విద్యార్థికి.. డాక్టర్ బిర్ అంబెడ్కర్ గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం..

**సూర్య బోయినపల్లి..**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విలాసాగర్ లో 10వ తరగతి వరకు చదివి ప్రస్తుతం నీట్(పిజీ)ఎంట్రన్స్-2025 పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 2136 సాధించినందుకు గాను ముదుగంటి సాయి దినేష్ రెడ్డి ని అంబెడ్కర్ గ్లోబల్ మిషన్ ప్రిన్సిపుల్ మిషన్-ముంబాయి సంస్థ సెక్రటరీ వి.ఎం ఆదిశేష్ సూర్యదేవ్, సుంకపాక చక్రవర్తి ఆధ్వర్యంలో విలాసాగర్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మన పాఠశాలలో చదివి నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించాడు. విద్యార్థులందరు సాయి దినేష్ ను ప్రేరణగా తీసుకోని మంచి స్థాయికి ఎదగాలని



సూచిస్తూ వారి తల్లిదండ్రులను అభినందించారు. తదుపరి సుంకపాక చక్రవర్తి మాట్లాడుతూ దినేష్ రెడ్డి చాలా సామాన్య కుటుంబంలో పుట్టి వారి తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహంతో నేడు డాక్టర్ గా నీట్ లో ఆల్ ఇండియా 2136 ర్యాంక్ సాధించడం చాలా గర్వంగా ఉంది ఇంతటి గొప్ప స్థాయిలో వెళ్ళడానికి కృషి చేస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. సన్మాన గ్రహీత సాయి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఈస్థాయికి రావడానికి చిన్ననాటి నుండి నేటి వరకు అక్షరమాలను అందించిన ప్రతి గురువుకు, నా తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను. వీరందరి ప్రోత్సాహం వలనే ఇంతటి ర్యాంక్ సాధించాను. నా విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు నాలాగే ఈ పాఠశాలలో చదివే వారు కూడా మంచి స్థాయిలో ఉండాలని సూచించారు. పాఠశాల చైర్మన్ సుజాత మాట్లాడుతూ ఈ విజయం గ్రామానికే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి దినేష్ రెడ్డి తల్లిదండ్రులు సుజాత-శ్రీనివాస్ రెడ్డి, గ్రామపెద్దలు, పేరెంట్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం మీ మీర్జంపేట గ్రామానికి చెందిన కాల్వశ్రీరాంపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి మాతృమూర్తి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మృతురాలు రాధమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలతో పాటు కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కాల్వశ్రీరాంపూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోన్నాయి టే%శీ%కం శివరామకృష్ణ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు పోన్నమనేని దేవేందర్ రావు, మాదాసి సతీష్, బంగారు రమేష్, పొట్యాల మొండయ్య, జిన్నా రామచంద్రారెడ్డి ,అరెల్లి రమేష్ , పోచాలా సదానందం గౌడ్ , మొగిలి సదానందం,ఎనగంటి రవి, తాండ్ర సురేష్, గాజుల మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కోనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**- మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**

**సూర్య కోనరావుపేట**



రైతులకు కోనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్. కోనరావుపేట,ఎగ్లాస్ పూర్ శివంగలపల్లి గ్రామాల్లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పండించిన పంటలకు కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు.రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ వరలక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాందాల లింబయ్య సాసాల మల్లారెడ్డి. ప్రభాకర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు కరెడ్ల రమేష్ రెడ్డి,రంగారెడ్డి, నాయకులు కర్రోళ్ల భాస్కర్ రాస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ నివారణ పై అవగాహన కలిగివుండాలి.

**- ఎస్సై. సిరిసిల్ల అశోక్.**

**- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో వాణినికేతన్, కేరళ, మోడల్ స్కూల్ విద్యార్థులకు కాంపిటేషన్.**

**సూర్య. ఇల్లంతకుంట**



విద్యార్థులు డ్రగ్స్ నివారణపై అవగాహన కలిగి వుండాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీమహేష్ బాబాసాహెబ్ గీతే ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని వాణి నికేతన్, కేరళ మోడల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రహీంఖాన్ పేట మోడల్ స్కూల్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీస్ పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండగలరని అనే విషయం పైఎస్సై రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వీతీయ బహుమతి పొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎస్పీ చేతుల మీద అవార్డులు అందించనున్నట్లు తెలిపాడు. ఈ సమావేశాల్లో ప్రధానోపాధ్యాయులు,వాణినికేతన్, కేరళ, మోడల్ స్కూల్ల ప్రిన్సిపాల్స్ తూంకుంట శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, ఉపాధ్యాయులు, ఏ ఎస్సై లు,హెడ్ కానిస్టేబుల్స్,పోలీసులు,విద్యార్థులు వున్నారు.

## విద్యార్థులుకు క్రీడా దుస్తులు పంపిణీ.

**సూర్య. ఇల్లంతకుంట.**

మండలంలోని వేల్జిపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడదుస్తులను మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు తంగేడ అన్నపూర్ణ క్రీడ దుస్తులను విద్యార్థులకు వితరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో,కష్టం తో కాకుండా ఇష్టం తో చదివి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ సేవాదృపదంతో విద్యార్థులకు సుమారు రూ. 11 వేల విలువ చేసే దుస్తులను వితరణ గా అందించడం విద్యాధికారి అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలని, క్రిడలవల్ల శారీరకంగా దృఢత్వం గా వుంటే మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. వేల్జిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితబావం తో పనిచేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక ద్రుష్టి సారించి పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించేలా కృషి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాట్నపల్లి స్వామిరెడ్డి, తంగెడ అన్నపూర్ణ,ఉపాధ్యాయులు హారికృష్ణ రెడ్డి,కుమారస్వామీ,శ్రీనివాస్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో గోపూజ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్ నెస్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం గాంధీనగర్ సిరిసిల్ల సెంటర్ లో దామోదర మాసం పురస్కరించుకొని ఈనెల 8 నుండి ఉత్సవాలు ప్రారంభమైనవి. ఈ కార్యక్రమాలు నెల రోజులు కొనసాగుతాయి. రోజుకోక విధంగా దామోదరనికి/ కృష్ణునికి కార్యక్రమాలు నేతి దీపారాధన, అలంకరణ,భజనలు,కీర్తనలు,పూలతోనే ముగ్గులు వేస్తారు. ప్రతిరోజు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమ ఇంచార్జ్ ప్రాణనాథ అచ్యుత ప్రభు ఆధ్వర్యంలో జరుగుతున్నవి. ఇందులో భాగంగా గోపూజ ఘనంగా నిర్వహించా రు. గోమాత పూజలో అత్యధికంగా భక్తులు, మహిళలు,పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఎంతో కన్నుల విందుగా నిర్వహించగా భక్తులు పులకరించిపోయారు. గోమాత పూజ అందరి మనసులను ఆకట్టుకుంది. ఇందులో ఇస్కాన్ సభ్యులు త్రైలోక్య ప్రభు,నరోత్తమ ప్రభు,హరిహర ప్రభు,ఆసిత్ ప్రభు,గోపీనాథ్ ప్రభు,జై సీతారాం ప్రభు భక్తులు రసానంద ప్రియదాస్ ప్రభు, మంగళారపు ప్రభాకర్ ప్రభు,కోడం అశోక్ ప్రభు పాల్గొన్నారు.

## విత్తనోత్పత్తి క్షేత్రాలు క్షేత్ర సందర్శన ..

**..సూర్య బోయినపల్లి..**

నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే నినాదంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రంలోని ప్రతి గ్రామములో ముగ్గురు రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ శాఖ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలములోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలు (%ఔ+ూ 915 ఔ+ూ% 44) మీద క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వానాకాలంలో రైతులకు పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను పండిస్తున్న రైతుల నుండి ఆయా గ్రామాలలోని మిగతా రైతులందరూ కూడా ఈ విత్తనాన్ని తీసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. తదుపరి నాణ్యమైన విత్తన సాగు చేస్తున్న రైతులు అనుభవాలను తెలియపరుస్తూ, రాబోవు కాలంలో ఇతర రైతులకు కూడా వాళ్ళు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తదుపరి విత్తనోత్పత్తి క్షేత్రాలను చిరు సంచి దశలో ఉన్న వరి వంగడాల క్షేత్రాలను శాస్త్రవేత్తలు అధికారుల బృందం పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. కె. మదన్ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రణీత రైతులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్థులు

**- సాగునీరు లేక పంటలు ఎండిపోతాయంటూ ఆవేదన**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కొండాపూర్ లోని ములవాగు లో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పంటలకు సాగునీరు అందక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ కార్యాలయం నుండి జారీ చేస్తున్న ఇసుక అనుమతులను కేవలం కొండాపూర్ గ్రామస్థులకు మాత్రమే పరిమితం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఇతర గ్రామాల వారికి అనుమతులు ఇవ్వడం తక్షణమే ఆపివేయాలని, గ్రామ భూగర్భజలాలను కాపాడాలని వారు కోరారు. ఇసుక తరలింపు జరుగుతున్న ప్రదేశంలో గ్రామస్థులు ట్రాక్టర్లను అడ్డుకుని నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు.



## విద్యుత్ షాక్ తో బర్రె మృతి

**సూర్య మేడిపల్లి**




మండలంలోని కల్వకోట గ్రామం లో మైలారపు సాయబ్ అనే రైతు బర్రె గురువారం రోజు వ్యవసాయ భూమిలో విద్యుత్ పోల్ నుండి మోటారుకు వచ్చే సర్వీస్ వైర్ ను చుట్టుకొని విద్యుత్ షాక్ తగిలి బర్రె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రతిరోజు పాలు ఇచ్చే దాదాపు 80,000 /- రూపాయల విలువగల బర్రె చనిపోవడంతో రైతు కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# టీఆర్‌పీ ముఖ్య నాయకుల సమావేశం...

## - రెండు రోజుల్లో జిల్లా స్థాయి కమిటీల ప్రకటన - రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్

సూర్య కరీంనగర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్‌పీ) ముఖ్య నాయకుల సమావేశం కరీంనగర్ లోని బిబిఎ గార్డెన్‌లో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అఖిల్ పాషా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ని ఘన స్వాగతం పాలికారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఆర్‌పీ బలమే తెలంగాణ భవిష్యత్తు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పునాదులను మరింత పటిష్టం చేయడం మన అందరి బాధ్యతని పిలుపునిచ్చారు. జిల్లాల వారీగా నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంపై విస్తృత చర్చ జరిగింది. జిల్లా స్థాయిలో క్రియాశీలకంగా పని చేసేందుకు ఆసక్తి చూపిన నాయకుల అభిప్రాయాలను రాష్ట్ర నాయకత్వం ప్రత్యక్షంగా సేకరించింది. రాష్ట్ర కార్యవర్గం చర్చించి రెండు రోజుల్లో జిల్లాల కన్వీనర్లు, కో-కన్వీనర్ల నియామకాలను ప్రకటించనున్నట్లు మాదం రజిని కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఉత్సాహాభరితంగా పార్టీ బలపరచడంపై తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశం టీఆర్‌పీ శక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, పార్టీ విస్తరణకు నూతన దిశను చూపిందని నాయకులు పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల కపట ప్రేమ

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్**

సూర్య కరీంనగర్



స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల కు మద్దతు పలుకుతామని టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలు ప్రకటించాయి కానీ ఇందులో ఏ పార్టీ కూడా స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ రావడం ఇష్టం లేదు.బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీల కపట ప్రేమ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆరోపించారు. ఇటీవల జరిగిన బందులో రాజకీయ పార్టీలు బీసీల జపం చేసింది కానీ ఏ పార్టీ కూడా బీసీల పట్ల అభివృద్ధి పట్ల రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదు. ముఖ్యంగా బిజెపి పార్టీ మొదటి నుండి బీసీ వ్యతిరేకి పార్టీ మండల కమిషన్ రిపోర్టును వ్యతిరేకంగా ఆరోజు బీసీ వ్యతిరేక ర్యాలీలను బిజెపి పార్టీ నిర్వహించింది.మొన్న జరిగిన బందులో బిజెపి పార్టీ నామమాత్రంగా బందులో పాల్గొంది. కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పట్టణంలో కేవలం కొంతమంది నాయకులు తూతూ మంత్రంగా బందులో పాల్గొన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి రిజర్వేషన్లు అమలు చేసేది మైనార్టీ వారు బీసీల్లో కలిశారని చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటుంది. అలాగే టిఆర్ఎస్ పార్టీ 33 శాతం నుండి రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించింది. ఇప్పుడు బీసీల పట్ల ప్రేమ ఉన్నట్టు నటిస్తుంది కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తశుద్ధి లేకుండా జీవో నెంబర్ 9 విడుదల చేసి కోర్టులో ఓడిపోతామని తెలిసి జీవోను విడుదల చేసి బీసీలను మభ్యపెడుతున్నారు. ఇప్పటికైనా బీసీలరా మనమందరం ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను నలభై రెండు శాతం సాధించేంతవరకు పోరాటం చేసి సాధించుకుందాం అని అన్నారు.

## ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా నిర్లక్ష్యం

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

సూర్య,చొప్పదండి



ధాన్యం కొనుగోలు పై కాంగ్రెస్ సర్కార్ అలసత్వం మరోసారి రైతుల పాలిట శాపంగా మారిందని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. వానాకాలం కోతలు ఇప్పటికే మొదలైనప్పటికీ సర్కారు ఇంకా కొనుగోలు కేంద్రాలనే ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతల్లో అయోమయం నెలకొన్నదని అన్నారు. ఈ నెల ఒకటి నుంచే కేంద్రాలను ప్రారంభిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని దుయ్య బట్టారు.చొప్పదండి నియోజకవర్గం లో అత్యధిక ప్రాంతాల్లో నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనేలేదని, కొన్నిచోట్ల ఆర్భాటంగా రిబ్బన్ కట్‌చేసినా కొనుగోళ్లు మాత్రం చేపట్టడంలేదని అన్నారు.ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మిల్లులు అలాట్‌మెంట్ చేయడంలో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని అన్నారు.ఈ సమస్యపై జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు కనీసం సమీక్షలు చేసిన పాపాన పోలేదన్నారు.బోనస్‌కు ఎగనామం పెట్టేందుకే కొనుగోలు కేంద్రాల ప్రారంభ విషయంలో కాంగ్రెస్ సర్కారు అలసత్వం చూపుతున్నదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## చొప్పదండిలో సీఎం రేవంత్, ఎమ్మెల్యే మేడిపల్లి చిత్ర పటాలకు పాలాభిషేకం

సూర్య, చొప్పదండి



చొప్పదండి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి పట్టణంలోని చౌరస్తాల సుందరీకరణ, మున్సిపల్ పార్కు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు గాను చొప్పదండి పట్టణ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు వొల్లల కృష్ణహరి ,మునిగల చందు,మునీగాల సుధాకర్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, తొడేటి దేవిడ్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత,కళ్లెం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్,ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, మారం శ్రీనివాస్, గడమళ్ళ గంగారం, కుకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కొట్టే చంద్రయ్య, కొలపురి శ్రీకాంత్, నల్లాల అఖిల్ బోడిగే తిరుపతి, నూనె శేఖర్, బుస భీమయ్య, సోమిడి శ్రీనివాస్, ఆకుల సురేష్, దొంతి శ్రీధర్ రావు, పాలూరి ప్రసాద్, కల్లెపెల్లి అజయ్, తొడేటి విద్యాసాగర్, అజయ్, నాగరాజు, ఎండీ రజాక్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దహనం

సూర్య పెగడపల్లి



బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదరి కిషోర్ కుమార్ దిష్టిబొమ్మను శవయాత్ర నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రోళ్లకు కాంట్రాక్టులు ఇచ్చి కమిషన్ల కోసం సంక నాకింది మీ నాయకుడు కేసీఆర్ కాదా అంటూ ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాని, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికి ఒక ఉద్యోగం, దళిత బంధు పేరిట దగా చేసినప్పుడు మీ ఆత్మ గౌరవం ఏమైందని అన్నారు. మా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎవరికైనా తగిన గుణపాఠం నేర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మాజీ ఏఎంసి గొల్లపల్లి మాజీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్ నంచర్ల పిఏసిఎస్ మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మి నారాయణ,కదారి తిరుపతి,మహేందర్ రెడ్డి ఎస్సి సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, డైరెక్టర్లు చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య , రవి నాయక్ తడగొండ రాజు బొద్దు రమేష్, దీకొండ మహేందర్, నాంపెల్లి, సుంకె దుర్గాప్రసాద్ బొమ్మేన దయాకర్, బాలే అంజయ్య, మొదుంపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం, స్వాదార్ హోమ్ ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

సూర్య కరీంనగర్



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హోమ్‌ను సందర్శించారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు, వికలాంగులతో కలిసి ముచ్చటించారు, విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని విద్యార్థి దశలో ఎటువంటి చెడు అలవాటులకు లోనై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. చిన్నతనం నుండి చదువుపై ఆసక్తి కనపరచాలని ఇతర అలవాట్లకు లోను కావద్దని తెలియజేశారు. ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో, స్వాధార్ హోమ్ లో పండ్ల పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, వృద్ధా శ్రమము, స్వాధార్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమల పాదయాత్ర స్వాములకు అన్నదాన కార్యక్రమం

సూర్య కరీంనగర్



కరీంనగర్ నుండి శబరిమ లకు పాదయాత్ర చేస్తున్న స్వాము ల కోసం గడప నాగరాజు గురు స్వామి ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సేవా కార్యక్రమాన్ని కరీంనగర్‌కు చెందిన పడాల రాజు-మాలతి, పడాల సంతోష్ కుమార్-హారిక, దయానంద్-రాజేశ్వరి, దీపిక-సాయినాథ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహా పాదయాత్ర గురుస్వామి గడప నాగరాజు, డి. సంపత్ గురుస్వామి, హరీష్ స్వామి, నటరాజ్ స్వామి, బిట్టు స్వామి, ముఖేష్ గురుస్వామి, రమేష్ గురుస్వామి, వినయ్ రెడ్డి గురుస్వామి, బాల భాస్కర్ గురుస్వామి, చంటి శ్రీను గురుస్వామి, శివయ్య గురుస్వామి, లడ్డు గురుస్వామి, శివ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

## వీణవంక పోలీస్ స్టేషన్‌లో 'ఓపెన్ హౌస్'

**- విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పై అవగాహన**

**- హుజురాబాద్ ఏసిపి మాధవి**

సూర్య, వీణవంక



కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి మాధవి విచ్చేసి, కేరళ హైస్కూల్ విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పని తీరుపై సమగ్ర అవగాహన కల్పించారు. సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసు యంత్రాంగం పని చేస్తున్న విధానం, పోలీసుల విధులు, బాధ్యతలను వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదును స్వీకరించే విధానం,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల పద్ధతి, డయల్ 100 పనితీరు, తక్షణ సహాయం, ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ, ఫిర్యాదులపై విచారణ జరిగే తీరు, విద్యార్థులు అడిగిన సందేహాలను ఏసిపి మాధవి నివృత్తి చేశారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతో పాటు పోలీస్ సిబ్బంది, కేరళ హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలి

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**సూర్యగన్నేరువరం**

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మాజీపల్లె, గోపాల్ పూర్, మాదాపూర్, గన్నేరువరం గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు



కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సీజన్ లో వరిధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్లాలని, తద్వారా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల వ్యవసాయ అధికారి జె.కిరణ్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహం సమీపంలో విద్యుత్ ప్రమాదం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని దరూర్ బాలుర వసతి గృహం సమీపంలో విద్యుత్ ప్రమాదం జరుగగా హిమేష్ చంద్ర అనే 8వ తరగతి విద్యార్థికి స్వల్ప గాయాలు అయ్యాయి.సాయంత్రం ఉతికి ఆరేసిన బట్టలు తెచ్చుకోవడానికి డాబా పైకి వెళ్లగా ఆ సమయంలో వసతి గృహం సమీపంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ పేలి నిప్పు రవ్వలు విద్యార్థి పైన పడడం వల్ల స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే హాస్టల్ సిబ్బంది స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స అందించారు. బాలునికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి, కె. రాజ్ కుమార్ తెలిపారు.

## ఒరేయ్ గాడిద కిశోర్ కబర్దార్

**–చావు డబ్బు కొట్టి నిరసన వ్యక్తం చేసిన మాదిగ సంఘ నాయకులు**

**సూర్య, గొల్లపల్లి**



మంత్రినీ అనుమంచిన కిశోర్ నీకు చావు దెబ్బ తప్పదని మాదిగ సంఘ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమర్ ని అనుచిత వ్యాఖ్యలు చేసిన గాధరి కిషోర్ దిష్టిబొమ్మను డప్పులతో ఉరేగించి, దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు మాట్లాడుతూ పదేళ్లు అధికారులంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం సంకనాకుంటు దోపిడీకి పాల్పడిన నీకు లక్ష్మణ్ కుమార్ ని విమర్శలు చేసి అర్హత లేదనీ, హరీష్ రావు బూతులను ప్రెస్ మీట్ లు పెట్టడం మానుకో లేదంటే దేహ శుద్ధి చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. బేషర తుగా లక్ష్మణ్ కుమార్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెవులమద్ది హనుమాండ్లు, చిర్రా గంగాధర్, చిర్ర దిలీప్, ములకల శ్రీనివాస్,చెవులమద్ది రమేష్ తడగొండ విజయ్, మారంపల్లి అర్జున్, తూర్పాటి అంజి, చెమలమద్ది విక్రం, తాండ్ర రాజయ్య, చెవులమద్ది వినోద్, మద్దూర్ నవీన్, బాలే తిరుపతి, బెక్కం గంగారం, సుద్దాల శేఖర్, లింగంపల్లి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**సూర్య జగిత్యాల టౌన్**



జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న , మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ , స్పోర్ట్స్, హెూ మై అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా), డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్, గురువారం ముగింపుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీల్లో వాలీబాల్ విభాగంలో వెల్కటూర్ జట్టు ప్రథమ స్థానంలో, గొల్లపెల్లి ద్వితీయ స్థానంలో , కబడ్డీ విభాగంలో బీర్పూర్ ప్రధాన స్థానంలో ధర్మపురి ద్వితీయ స్థానం లో నిలిచాయి.మహిళా విభాగం కబడ్డీ తాటి పెల్లి ప్రధాన స్థానంలో జగిత్యాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. అతలాటిక్స్ లో బ్యాడ్మింటన్ మధు, చందు పరుగు పందెంలో అభి , అరవింద్ షాట్ పుట్ లో మనోహర్ , సాయి విజేతలుగా నిలిచారు , విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులు జగిత్యాల జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేరా మైభారత్ జగిత్యాల్ జిల్లా వాలంటరీ మారం గణేష్, ఎన్ఎస్ఎస్ వింగ్ తిరుపతి , మధులిక పీఈడీలు ఆర్గనైజర్స్, రవితేజ, హరీష్ , ఆదిత్య , చందు, సాగర్ ,మధు తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమా ల్లో భాగంగా వేముల వాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 10 తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరి గింది అని ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రా జం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూకలమర్రిని సందర్శించి వ్యాస రచన నిర్వహణను పరిశీలించారు. ఇందులో మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నూకల మర్రి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా

**- ట్రాక్టర్ సీజ్, యజమాని, డ్రైవర్ అరెస్టు, రిమాండ్**

**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య, ఇల్లంతకుంట**

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని, యజ మాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసి అరెస్టు, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపాడు.గురువారం మండలం లోని పొత్తూరు గ్రామ శివారు లోని బిక్క వాగు నుండి ఎలాంటి అనుమ తులు లేకుండా ఇసుక నింపుకొని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ నక్క రజనీకాంత్, ట్రాక్టర్ యజమాని ఆకుల తిరుపతిలపై కేసు నమోదు చేసి ఆ ఇరువురిని రిమాండ్ తరలిం చినట్లు ఎస్సై తెలిపాడు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- వెలుముల స్వరూప రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని చిన్నబోనలలో మెప్మా సెంటర్ ను సిరి సిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూ ప రెడ్డి ప్రారంభించారు. సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామం చిన్నబోనలలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా మెప్మ సెంటర్ ను సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల పాలు చేసి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెప్మా సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి సరైన మద్దతు ధర పొందాలని కోరారు. ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్ల హరికృష్ణ,వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ లు,రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలతో వృద్ధురాలు ఆత్మహత్య

**సూర్య బోయినపల్లి**

మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెంద్యాల నర్సమ్మ వయ సు 65 సంవత్సరాలు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం ఉదయం 10:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లరు. గురువారం విలాసాగర్ చెరువులో మహిళా మృతదేహం తేలియాడుతూ స్థానికులకు కనిపించగా సమాచారం అందుకున్న పోలీసులు చెరువు దగ్గరికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశారు.

## దావత్ కు పిలిచి అవమానించడంతోనే గుమ్మడి బాబు ఆత్మహత్య

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**


**సూర్య కోనరావుపేట**



దావత్ కు పిలిచి అవమానించినందుకు ఓ యువకుడు సెల్ టవర్ నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన గుమ్మడి బాబు (29) ఇటీవల గల్ఫ్ వెళ్లి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో బుధవారం గ్రామానికి చెందిన కూలేరు శీను అనే వ్యక్తి దావత్ ఇస్తున్నాను అనడంతో అతనితో కలిసి వెళ్లాడు. దావత్ చేసుకుంటున్న సమయంలో అక్కడున్న పలువురు బాబునీ నీ దగ్గర ఏముందిరా, నీకు భూమి లేదు జాగలేదు ఇంకా ఎందుకు ఉన్నావురా అని అవమానించడంతో అదే రోజు రాత్రి 8:30 గంటలకు బాబు ఇంటి వద్ద గల ఎయిర్టెల్ టవర్ ఎక్కి తన భార్య చూస్తుండగా సెల్ టవర్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని నందగిరి సమీపంలోని రైతు వేదిక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల మండలం సోమనపల్లికి చెందిన చెట్ల వంశీ, ఉప్పర రంజిత్, తమ ద్విచక్ర వాహనంపై మండలంలోని ఐతు పల్లి గ్రామంలో పెళ్లి పత్రికలు ఇచ్చి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహాన్ని ఢీకొట్టడంతో వంశి అక్కడికి అక్కడికే మృతి చెందగా, రంజిత్ కు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా, సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఈ కిరణ్ కుమార్ క్షతగాత్రుని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నమస్తే కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

హనుమకొండ నమస్తే తెలంగాణ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.